


PRGI NO: TGTEL/25/A5314

# అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్




నల్లగొండ | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | ఆదివారం 28, జూన్ 2026 | సంపుటి :1 సంచిక : 179 | పేజీలు : 8 , వెల.2.00



## సీషెల్స్ పర్యటనలో గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్తాం

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు (శనివారం) నుంచి మూడు రోజుల పాటు సీషెల్స్ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల్లో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. సీషెల్స్ జాతీయ దినోత్సవంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

వార్త 2లో



2 లో..

## తెలంగాణ రైజింగ్ విజన్‌కు ప్రపంచ దిగ్గజ కంపెనీల మద్దతు

తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు.

- రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి
- శిక్షణ పొందిన యువతకు బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు
- పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ
- ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి
- రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## పశ్చిమాసియాలో భారత్ ప్రభావం తగ్గిపోయింది: సోనియా

2



పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు.. పాలస్తీనా, గాజా సంక్షోభంపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుప డ్డారు. ఒక ఇంగ్లీష్ దిన పత్రికకు రాసిన వ్యాసంలో ఆమె కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు గుప్పించారు. పశ్చిమాసియా సంక్షోభంపై ప్రధాని మోదీ వహిస్తున్న 'రాతి మౌనం' దేశ ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు.

2



## ఎబోలా భయంతో కేంద్రం చర్యలు.. ప్రయాణికులకు హెల్త్ డిక్లరేషన్ తప్పనిసరి

అంతర్జాతీయ ప్రయాణికులకు భారత ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. ఎయిర్ సువిధ 2.0 పోర్టల్‌ను పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు ప్రారంభించారు.

## గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలి

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (వీఊఅఊర్వతీ ఎష్ట్రబఎఖ్రీఖ చీఖుస్త్రవంఖుతీఖ ఘశీ) ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో ముందస్తు ప్రణాళికపై ఈరోజు(శనివారం) జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

2




## ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం: మంత్రి పొన్నం

2



## సమగ్ర ఓటరు జాబితా సవరణను ఎవరూ అడ్డుకోలేరు: కిషన్ రెడ్డి

హైదరాబాద్:



ప్రజల్లో చైతన్యం వచ్చిందని సర్ ప్రక్రియలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. సర్ ప్రక్రియను ఇసి పార్టీలకు అతీతంగా నిర్వహిస్తోందని, సర్ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేస్తోందని విమర్శించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యాలయంలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. కొందరికి నాలుగైదు ఓట్లు ఉన్నాయని గతంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శిం చారని, డూప్లికేట్ ఓట్లు, దొంగఓట్లను తొలగించేందుకే ఇసి సర్ ప్రక్రియను చేపట్టిందని కిషన్ రెడ్డి మండిపడ్డారు. హైదరాబాద్ లో ఎంతోమంది రోహింగ్యాలు అక్రమంగా ఉన్నారని, పాకిస్థాన్, బంగ్లాదేశ్ నుంచి వచ్చిన వారికి ఓట్లు, రేషన్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు ఉన్నాయని తెలియజేశారు. హైదరాబాద్ లో ఉంటున్న చాలామందికి రెండు ఓట్లు ఉన్నాయని, సమగ్ర ఓటరు జాబితా సవరణను ఎవరూ అడ్డుకోలేరని హెచ్చరించారు. ఇసి అధికారులకు తోడుగా వెళ్లే బిఎల్ వోలు, బిఎల్ఎలు స్థానికులేనని, బెదిరించారని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## రేవంత్ .. కర్ణాటక ప్రాజెక్టులకు అభ్యంతరం ఎందుకు చెప్పలేదు

2





2

## సుప్రీం కోర్టు తీర్పు.. దశాబ్దాల నాటి ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్

నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఒక భూవివాదానికి సుప్రీం కోర్టు తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది.

అర్జున్ సమాచారమ్

# తెలంగాణ రైజింగ్ విజన్‌కు ప్రపంచ దిగ్గజ కంపెనీల మద్దతు

## రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి

## శిక్షణ పొందిన యువతకు బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు

## పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా శిక్షణ

## ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి

## రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తమ ప్రభుత్వం చేపట్టిన 'తెలంగాణ రైజింగ్' విజన్ దేశీయ, అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని యువతకు నైపుణ్యాభివృద్ధి ద్వారా పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.







తెలంగాణలో శిక్షణ పొందిన యువతకు ప్రముఖ బహుళజాతి సంస్థల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయని వివరించారు. ఈ మేరకు సీఎం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇటీవల జరిగిన నియామకాల్లో ష్నైడర్ ఎలక్ట్రిక్ సంస్థలో 47 మంది యువకులు ఉద్యోగాలు పొందారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పుణెలోని టాటా మోటార్స్ యూనిట్‌లో 36 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పుకొచ్చారు. అలాగే ఫాక్స్‌కాన్ సంస్థకు చెందిన ఆపిల్ ఐఫోన్ విభాగంలో 14 మంది మహిళా విద్యార్థినులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. బ్లూ కాలర్ ఉద్యోగాల రంగంలో తెలంగాణను దేశానికే కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం ముందుకు సాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ అందిస్తూ, ఉద్యోగ కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న నైపుణ్యవంతమైన మానవ వనరులు, పారిశ్రామిక అనుకూల విధానాలు, మెరుగైన మౌలిక వసతులు ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షిస్తున్నాయని సీఎం తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు కల్పించే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

# సీషెల్స్ పర్యటనలో గ్లోబల్ సౌత్ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్తాం: ప్రధాని మోదీ

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు (శనివారం) నుంచి మూడు రోజుల పాటు సీషెల్స్ దేశంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా సీషెల్స్ జాతీయ దినోత్సవ స్వర్ణోత్సవ వేడుకల్లో మోదీ ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. సీషెల్స్ జాతీయ దినోత్సవంలో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ ఏడాది స్వర్ణోత్సవ వేడుకలు జరగడంతో ఈ పర్యటన మరింత ప్రత్యేకతను సంతరించుకుందని తెలిపారు.సీషెల్స్ భారతదేశానికి అత్యంత విలువైన సముద్ర సరిహద్దు పొరుగు దేశమని, భారతదేశం చేపట్టిన 'మహాసాగర్ విజన్'లోనూ, గ్లోబల్ సౌత్ దేశాల ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లడంలోనూ కీలక భాగస్వామిగా ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తన పర్యటన సందర్భంగా సీషెల్స్ అధ్యక్షుడు డాక్టర్ పాట్రిక్ హెర్మినితో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నట్లు తెలిపారు. ఇరు దేశాల మధ్య వ్యూహాత్మక, ఆర్థిక, సముద్ర భద్రతా సహకార అంశాలపై వీరు చర్చించే అవకాశం ఉంది.అలాగే సీషెల్స్ జాతీయ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించడం గౌరవంగా భావిస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. సీషెల్స్‌లో నివసిస్తున్న భారతీయ సమాజ ప్రతినిధులను కలుసుకునేందుకు కూడా తాను ఎదురుచూస్తున్నట్లు చెప్పారు.ఈ పర్యటన భారత్--సీషెల్స్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు హిందూ మహాసముద్ర ప్రాంతంలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత విస్తరించేందుకు దోహదపడనుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# పశ్చిమాసియాలో భారత్ ప్రభావం తగ్గిపోయింది: సోనియా

న్యూఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

పశ్చిమాసియాలో నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలు.. పాలస్తీనా, గాజా సంక్షోభంపై కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఒక ఇంగ్లీష్ దినపత్రికకు రాసిన వ్యాసంలో ఆమె కేంద్ర ప్రభుత్వంపై ఘాటైన విమర్శలు గుప్పించారు. పశ్చిమాసియా సంక్షోభంపై ప్రధాని మోదీ వహిస్తున్న 'రాతి మౌనం' దేశ ప్రయోజనాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆమె ఆరోపించారు.ఇన్నాళ్లూ పశ్చిమాసియా ప్రాంతంలో, గ్లోబల్ సౌత్ దేశాల్లో భారతదేశానికి ఉన్న సంప్రదాయ, చరిత్రాత్మక వ్యూహాత్మక ప్రాభవాన్ని ప్రస్తుత మోదీ ప్రభుత్వం పూర్తిగా బలహీనపరిచిందని సోనియా గాంధీ విమర్శించారు. గాజాలో ఇజ్రాయెల్ దాడుల వల్ల వేలాది మంది అమాయక పిల్లలు, పౌరులు ప్రాణాలు కోల్పోతున్నా, వెస్ట్ బ్యాంక్‌లో లక్షలాది పాలస్తీనా కుటుంబాలు బలైపోతున్నా భారతదేశం నిశ్శబ్ద ప్రేక్షక పాత్రకే పరిమితమైందన్నారు.'పశ్చిమాసియాలో శాంతిని నెలకొల్పేందుకు భారత్ ఒక కీలక దౌత్య పాత్ర పోషించే అద్భుతమైన అవకాశం ఉన్నప్పటికీ, మోదీ ప్రభుత్వం దానిని చేజేతులా వదిలేసింది. ఈ వ్యూహాత్మక మౌనాన్ని అటు నైతికంగా గానీ, ఇటు దేశ ప్రయోజనాల పరంగా గానీ సమర్థించలేం'. అని సోనియా గాంధీ అన్నారు.

### పాకిస్థాన్ చేతికి చిక్కిన అవకాశం!

భారత్ వహించిన మౌనాన్ని ఆసరాగా చేసుకుని, మన పొరుగు దేశమైన పాకిస్థాన్ పశ్చిమాసియా శాంతి చర్చల్లో చొరవ తీసుకుని తన ప్రభావాన్ని అంతర్జాతీయంగా పెంచుకుందని సోనియా గాంధీ ఆందోళన వ్యక్తం చేశారు. భారత్ ఆ ప్రాంతంలో తన పాత మిత్రదేశాలైన పాలస్తీనా, ఇరాన్ వంటి దేశాలకు క్రమంగా దూరమవుతూ, ఇజ్రాయెల్ వ్యూహాత్మక వలలోకి పూర్తిగా జారిపోతోందని ఆమె విమర్శించారు.

### సోనియా గాంధీ వ్యాసానికి ఖర్గే, రాహుల్ మద్దతు

సోనియా గాంధీ వ్యక్తపరిచిన ఈ ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు గట్టి మద్దతు పలికారు. సోనియా రాసిన భావోద్వేగభరితమైన వ్యాసం మోదీ ప్రభుత్వ ఉదాసీనతను ఎత్తిచూపిందని, ప్రపంచ ప్రజాభిప్రాయానికి భిన్నంగా భారత్ ఒంటరిగా మారుతోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే 'శ' (ట్విట్టర్) లో పేర్కొన్నారు.

# ఎబోలా భయంతో కేంద్రం చర్యలు.. ప్రయాణికులకు హెల్త్ డిక్లరేషన్ తప్పనిసరి

ఢిల్లీ, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

అంతర్జాతీయ ప్రయాణికులకు భారత ప్రభుత్వం కీలక అలర్ట్ జారీ చేసింది. ఎయిర్ సువిధ 2.0 పోర్టల్‌ను పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు ప్రారంభించారు. ఇకపై అంతర్జాతీయ ప్రయాణికులందరికీ 'హెల్త్ సెల్ఫ్-డిక్లరేషన్' ఫారమ్ తప్పనిసరని అధికారులు స్పష్టం చేశారు. భారతదేశానికి వచ్చే ప్రయాణికులు విమానం ఎక్కడానికి 24 గంటల ముందే ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేయాలని సూచించారు.గత 21 రోజుల ప్రయాణ చరిత్ర, ఆరోగ్య లక్షణాలను పోర్టల్‌లో ఖచ్చితంగా పొందుపరచాల్సిందేనని అధికారులు తెలిపారు. ఎబోలా, బుండిబుగ్యో వైరస్ వ్యాప్తి నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య, విమానయాన శాఖలు అప్రమత్తమయ్యాయని చెప్పుకొచ్చారు. విదేశాల నుంచి వచ్చే వారు ఈ వెబ్‌సైట్ ద్వారా మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.విమానాశ్రయాల్లో ఇమ్మిగ్రేషన్ క్లియరెన్స్



వేగంగా పూర్తి కావడానికి ముందస్తు రిజిస్ట్రేషన్ తప్పనిసరని అధికారులు తేల్చిచెప్పారు. ప్రయాణికులకు బోర్డింగ్ సమయంలో, విమానంలోనూ ముందస్తు అలర్ట్ జారీ చేయాలని ఎయిర్‌లైన్స్‌ను ఆదేశించారు. డౌన్‌లోడ్ చేసిన హెల్త్ డిక్లరేషన్ ఫారమ్‌ను ఎయిర్‌పోర్ట్ ఇమ్మిగ్రేషన్ కౌంటర్ వద్ద చూపించడం తప్పనిసరని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు పేర్కొన్నారు.

# గోదావరి వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం సన్నద్ధం కావాలి: మంత్రి తుమ్మల

భద్రాద్రి కొత్తగూడెం, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గోదావరి వరదల వల్ల ప్రజానష్టం, పంట నష్టం లేకుండా సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు (వీఱఅఱర్‌వతీ ం్ష్ట్రబఎఝశ్రీఝ చీఝస్త్రవంఝుతీఝ ఞశీ) ఆదేశించారు. గోదావరి పరివాహక ప్రాంతం భద్రాచలం, పినపాక నియోజకవర్గాల్లో వరదల పట్ల జిల్లా యంత్రాంగాన్ని సన్నద్ధం చేశామని తెలిపారు. కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గోదావరి వరదల నేపథ్యంలో




ముందస్తు ప్రణాళికపై ఈరోజు(శనివారం) జిల్లాస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.

### అధికారులు సమన్వయం చేసుకోవాలి..

జిల్లా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి తుమ్మల దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏపీఓ రాహుల్, మేయర్ మూడ్ గణేశ్, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. గత వరదల అనుభవాలను పరిగణలోకి తీసుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వరదల వల్ల రహదారులు బ్లాక్ అయ్యే గ్రామాలను గుర్తించాలని సూచించారు. అత్యవసర వైద్యసేవలు, నిత్యావసర వస్తువుల రవాణాకు అడ్డంకులు లేకుండా యాక్షన్ ప్లాన్ ఉండాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

# ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం: మంత్రి పొన్నం

హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

తెలంగాణ ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. ఈరోజు(శనివారం) ఉదయం మీడియాతో మాట్లాడుతూ... 32 డిమాండ్లలో 29 పరిష్కారానికి చర్యలు పూర్తి అయ్యాయన్నారు. 11శాతం పీఆర్సీ జులై జీతాల నుంచే అమలు చేయనున్నట్లు తెలిపారు. గుర్తింపు సంఘాల ఎన్నికలను త్వరలో నిర్వహిస్తామన్నారు. విలీన కమిటీలో కార్మిక ప్రతినిధులకు చోటు కల్పిస్తామని చెప్పారు.గుర్తింపు సంఘం ఎన్నికల తర్వాతే విలీన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. విలీన ప్రక్రియపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళ్తుందన్నారు. కార్మికులను తప్పుదోవ పట్టించే ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎన్నికల నోడల్ అధికారిగా జేఎల్‌సీ సునీత నియామకం జరిగిందన్నారు. ఏపీ తరహా ఇబ్బందులు రాకుండా విలీన విధివిధానాలను రూపొందించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# సుప్రీం కోర్టు తీర్పు.. దశాబ్దాల నాటి ఆస్తి తగాదాకు ఫుల్ స్టాప్

ఇంటర్నెట్ డెస్క్: అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

నాలుగు తరాలుగా కొనసాగుతున్న ఒక భూవివాదానికి సుప్రీం కోర్టు తాజాగా ఫుల్ స్టాప్ పెట్టింది. భూమికి సంబంధించిన 1957 నాటి సేల్ డీడ్ చట్టబద్ధమేనంటూ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్.వి అంజరియాలతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించడంతో వివాదానికి ఫుల్ స్టాప్ పడింది.

### ఏమిటీ వివాదం..

ఈ కేసులో అప్పీలు చేసుకున్న సరాఫత్ అలీ పూర్వీకులు 1957లో హరిద్వార్ (ఉత్తరాఖండ్) కొంత భూమిని కొనుగోలు చేశారు. అప్పటికి సరాఫత్ అలీ మైనర్. నాటి నుంచీ ఆ భూమి సరాఫత్ అలీ కుటుంబం ఆధీనంలోనే ఉంది. భూమిని సరాఫత్ పూర్వీకులకు అమ్మిన కొందరు అభ్యంతరం చెప్పడంతో సేల్ డీడ్ జరిగినా మ్యూటేషన్ మాత్రం నిలిచిపోయింది. 1984లో వారు తమ అభ్యంతరాలను వెనక్కు తీసుకోవడంతో మ్యూటేషన్ కూడా పూర్తయ్యింది. అయితే, 1991లో ప్రభుత్వం భూమి ఏకీకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ క్రమంలో తనను భూమిదారుగా గుర్తించాలని సరాఫత్ దరఖాస్తు చేసుకున్నారు.1993లో కన్సాలిడేషన్ అధికారి సరాఫత్ హక్కులను గుర్తించారు. అయితే, సరాఫత్ భూమిపై కో టెన్యూర్ హక్కులున్న మరికొందరు అభ్యంతరం లేవనెత్తారు. దీంతో 1999లో కాన్సిలిడేషన్ అధికారి సరాఫత్ కుటుంబానికి వ్యతిరేకంగా తీర్పు వెలువరించారు. యూపీ జమీందారీ భూములు రద్దు చట్టం ప్రకారం 1957 నాటి సేల్ డీడ్ చెల్లదన్నారు. అంతేకాకుండా నాటి సేల్ డీడ్‌పై సంతకం చేసిన సాక్షి వివరాల్లో స్పష్టత లేకపోవడంతో సరాఫత్ కుటుంబానికి వ్యతిరేకంగా తీర్పు వచ్చింది. చివరకు హైకోర్టులో కూడా సరాఫత్ కుటుంబానికి చుక్కెదురైంది.ఈ కేసులో సుప్రీం కోర్టు తాజాగా కీలక వ్యాఖ్యలు చేసింది. సాక్షి వివరాల్లోని స్వల్ప లోపాల ఆధారంగా సేల్ డీల్ చెల్లదని చెప్పలేమని పేర్కొంది. సేల్ డీడ్ ఫోర్జరీ జరిగిందనే ఫిర్యాదు కూడా లేకపోవడాన్ని ఈ సందర్భంగా కోర్టు పేర్కొంది. జమీందారీ చట్టానికి 1981లో చేసిన సవరణలు 1957కు వర్తించవని కూడా పేర్కొంది. నాటి సేల్ డీడ్ చెల్లుతుందంటూ తీర్పు వెలువరించింది.

# రేవంత్ .. కర్ణాటక ప్రాజెక్టులకు అభ్యంతరం ఎందుకు చెప్పలేదు: హరీష్ రావు

హైదరాబాద్:

రాష్ట్ర జలహక్కులపై సిఎం రేవంత్ రెడ్డి కుట్రలు చేస్తున్నారని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. ట్రిబ్యునల్, అపెక్స్ లేకుండానే దొడ్డి దారిన ఒప్పందాలు జరిగాయని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణభవన్ లో మీడియాతో మాట్లాడుతూ..మన జలహక్కులకు ప్రమాదమని తెలిసినా రేవంత్ వత్తాసు పలుకుతున్నారని, ఎపి, కర్ణాటక అక్రమ ప్రాజెక్టుల కోసం తెలంగాణ జలహక్కుల తాకట్టు సర్కార్ కుట్రని విమర్శించారు. తుంగభద్ర డ్యామ్ నూతన గేట్ల ప్రారంభోత్సవంలో రేవంత్ రహస్య ఒప్పందం అని జలహక్కుల పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు. జల హక్కులను కాపాడేందుకు బిఆర్ఎస్ నిరంతర పోరాటం చేస్తుందని, మాజీ సిఎం హెచ్చరికలతో నాడు గుండ్రేవులకు బ్రేకులు పడ్డాయని, ముగ్గురు సిఎంలు కలిసి ఒప్పందం చేసుకున్నామని అంటున్నారని తెలిపారు. ముగ్గురు సిఎంల రహస్య ఒప్పందాలను బయట పెట్టండని, గుండ్రేవుల రిజర్వాయర్ పూర్తయితే తెలంగాణకు తీరని నష్టం జరుగుతుందని ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రాజెక్టులకు రేవంత్ అభ్యంతరం ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు. రేవంత్ అవగాహన రాహిత్యంతో రాష్ట్ర ప్రయోజనాలకు నష్టమని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వానికి కర్ణాటక లేఖ రాసిందని, ఏం ఒప్పందం జరిగిందో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. 30 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క ప్రాజెక్టుకైనా అనుమతిచ్చావా? అని ప్రశ్నించారు. ప్రతిసారి డిపిఆర్ ఎందుకు వాపస్ వస్తుందని, తమ గురువు కోసం ఏం చెప్పుకున్నావో ప్రజలకు తెలియాలని, ఎపి సిఎం చంద్రబాబు నాయుడు ఏం చెబితే కేంద్రంలో అదే జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు పలుకుబడితో ఎపి వ్యక్తిని కేంద్ర ఇరిగేషన్ అధికారిగా నియమించారని, పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హరీష్ రావు హెచ్చరించారు.

అర్జున్ సమాచారమ్

# ఝార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

## ప్రయాణికుల వ్యానును ఢీకొన్న లారీ

## ఏడుగురు అక్కడికక్కడే మృతి

**రామ్‌గఢ్,**

ఝార్ఖండ్‌లోని రామ్‌గఢ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గుతో వెళ్తున్న లారీ ఎదురుగా వస్తున్న ప్రయాణికుల వ్యానును ఢీకొట్టడంతో ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడగా మెరుగైన చికిత్స కోసం రాంచీకి తరలించారు. ఈ ప్రమాదంతో ప్రాంతమంతా విషాదంలో మునిగిపోయింది. మృతులంతా బ్యాండ్, తాషా బృందానికి చెందిన కళాకారులేనని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం గురువారం అర్ధరాత్రి సమయంలో రామ్‌గఢ్ జిల్లాలోని రజరప్ప పోలీస్‌స్టేషన్ పరిధిలో లారి–బర్లాంగ్ సమీపంలోని రామ్‌గఢ్–బొకారో జాతీయ రహదారి (ఎన్‌హెచ్–23)పై జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా దెబ్బతిన్న వ్యానులో చిక్కుకున్న వారిని బయటకు తీసి రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రికి తరలించారు. అయితే వారిలో ఏడుగురు అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉండటంతో రాంచీలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, బల్సగరా ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు, మారంగ్‌మర్చా గ్రామానికి చెందిన బ్యాండ్–తాషా బృంద సభ్యులు ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి వ్యానులో వెళ్లారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మొత్తం అంతా ఒకే వాహనంలో తిరిగి బల్సగరా వైపు బయలుదేరారు. ఇదే సమయంలో రామ్‌గఢ్ వైపు నుంచి వేగంగా వస్తున్న బొగ్గు లారీ ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో ఎదురుగా వచ్చిన వ్యానును ఢీకొట్టింది. లారీ ఢీకొట్టిన వేగానికి వ్యాను పూర్తిగా ధ్వంసమైంది. వాహనం ముందు భాగం నుజ్జునుజ్జు కావడంతో అందులో ప్రయాణిస్తున్న వారంతా తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని అధికారులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం మృతుల్లో ఆరుగురు మారంగ్‌మర్చా గ్రామానికి, ఇద్దరు బల్సగరా ప్రాంతానికి చెందిన వారిగా భావిస్తున్నప్పటికీ అధికారికంగా ఇంకా పూర్తి వివరాలు వెల్లడించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పోలీసులు, అంబులెన్స్ సిబ్బంది సహాయంతో క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. రామ్‌గఢ్ సదర్ ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, మొత్తం ఎనిమిది మందిని ఆస్పత్రికి తీసుకువచ్చారని, వారిలో ఏడుగురు అప్పటికే మృతి చెందారని చెప్పారు. తీవ్రంగా గాయపడిన మరో వ్యక్తిని మెరుగైన చికిత్స కోసం రాంచీకి పంపినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం కోసం మార్చురీలో భద్రపరిచినట్లు వెల్లడించారు. రామ్‌గఢ్ ఎస్‌డీపీఓ ఆలోక్ రంజన్ మాట్లాడుతూ, ప్రాథమిక దర్యాప్తులో లారీ రాంగ్‌సైడ్‌లోకి వచ్చి వ్యానును ఢీకొట్టినట్లు తెలుస్తోందన్నారు. వ్యానులో బ్యాండ్–తాషా బృంద సభ్యులు ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఢీకొట్టిన తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమైందని, అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఈ ప్రమాదంతో మృతుల కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రామ్‌గఢ్–బొకారో జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు. దీంతో రహదారిపై రెండు వైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి భారీ సంఖ్యలో పోలీసులు మోహరించారు. స్థానిక ప్రజలతో అధికారులు చర్చలు జరిపి రహదారి దిగ్బంధాన్ని తొలగించే ప్రయత్నం చేశారు. గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ శాశ్వత భద్రతా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలకు కారణమవుతున్న ఈ ప్రాంతాన్ని 'బ్లాక్ స్పాట్'గా గుర్తించి వెంటనే రక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానికుల సమాచారం ప్రకారం ఇదే ప్రాంతంలో గత నాలుగు రోజుల వ్యవధిలోనే పదిమందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్నప్పటికీ తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రహదారిపై వేగ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, ట్రాఫిక్ పర్యవేక్షణను పెంచాలని కోరుతున్నారు. ప్రస్తుతం ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుల పూర్తి వివరాలు, ప్రమాదానికి దారితీసిన ఖచ్చితమైన కారణాలను వెలికితీసే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు.

# హైదరాబాద్‌లో తొలి 'డేటా సెంటర్ సిటీ'

## దేశంలోనే సరికొత్త అధ్యాయానికి నాంది

## 1,500 ఎకరాల విస్తీర్ణంలో భారీ నగరం

## వికారాబాద్ జిల్లా చేవెళ్ల రిత్వరలో ఏర్పాటు

## సమగ్ర నివేదిక సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్,**

సాంకేతిక రంగంలో ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న హైదరాబాద్ మహానగరం, ఇప్పుడు మరో సంచలన ప్రాజెక్టుకు వేదిక కాబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , క్లౌడ్ కంప్యూటింగ్, డిజిటల్ సేవలకు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తట్టుకునేందుకు భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా, కేవలం డేటా సెంటర్ల కోసమే ఒక పూర్తి 'డేటా సెంటర్ నగరాన్ని' అభివృద్ధి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. డిజిటల్ మౌలిక సదుపాయాల రంగంలో ఈ ప్రాజెక్ట్ దేశంలోనే ఒక సరికొత్త అధ్యాయానికి నాంది పలకనుంది. హైదరాబాద్‌కు సుమారు 55 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్ జిల్లా చేవెళ్ల మండలం ఆలూరు గ్రామంలో దాదాపు 1,500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఈ అత్యాధునిక డేటా సెంటర్ నగరాన్ని నిర్మించనున్నారు. డేటా సెంటర్లు అంటే కేవలం కంప్యూటర్లు ఉండే భవనాలు మాత్రమే కాదు. వాటిలో వేలాది హై–ఎండ్ సర్వర్లు ఉంటాయి. వాటిని నిరంతరం రన్ చేయడానికి, సురక్షితంగా ఉంచడానికి విస్తృతమైన శీతలీకరణ వ్యవస్థలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, భారీ ట్రాన్స్‌ఫార్మర్లు, నెట్‌వర్క్ పరికరాలు, భవిష్యత్ విస్తరణకు భారీ స్థలం అవసరం. అందుకే ఈ ప్రాజెక్ట్ కోసం 1,500 ఎకరాల భూమిని కేటాయించారు. డేటా సెంటర్ సిటీలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలకు ప్రత్యేక మౌలిక వసతులు కల్పించనున్నారు. హైసెక్యూరిటీ జోన్లు, అత్యాధునిక ఫైబర్ కనెక్టివిటీ, విశ్వసనీయ విద్యుత్ సరఫరా, డిజిటల్ నెట్‌వర్క్ వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రాజెక్టు రూపకల్పన జరుగుతోంది. ఈ ప్రాజెక్టుకు అవసరమైన నీరు, విద్యుత్, రవాణా, డిజిటల్ కనెక్టివిటీపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించినట్లు సమాచారం. భూమి గుర్తింపు ప్రక్రియ కూడా పూర్తయినట్లు తెలుస్తోంది. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఈ ప్రాజెక్టుకు సూత్రప్రాయంగా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఇది ఒక సాధారణ ఐటీ పార్క్ లేదా పారిశ్రామిక ప్రాంతం లాంటిది కాదు. డేటా సెంటర్ కంపెనీల ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ప్లగ్–అండ్–ప్లే పద్ధతిలో మౌలిక సదుపాయాలను ఇక్కడ ముందే సిద్ధం చేస్తోంది ప్రభుత్వం. ఒకే



ప్రాంగణంలో పవర్ సబ్‌స్టేషన్లు, హై–స్పీడ్ ఫైబర్ నెట్‌వర్క్‌లు, కూలింగ్ సిస్టమ్‌లు, బ్యాకప్ పవర్, అత్యాధునిక భద్రతా వ్యవస్థలు అందుబాటులో ఉంటాయి. దీనివల్ల వివిధ కంపెనీలు తమ వ్యాపారాల కోసం వేర్వేరు ప్రాంతాల్లో విద్యుత్, నీరు లేదా ఇంటర్నెట్ కనెక్షన్ల కోసం తిరగాల్సిన అవసరం ఉండదు. అతి తక్కువ సమయంలోనే తమ సర్వర్లను ఇక్కడ ఏర్పాటు చేసుకుని కార్యకలాపాలు ప్రారంభించవచ్చు. ఈ ప్రాజెక్ట్ అత్యంత ప్రాధాన్యత కలిగిన, ప్రత్యేకమైన అంశం నీటి పునర్వినియోగం. డేటా సెంటర్లు రోజుకు 24 గంటలు పనిచేస్తాయి. కాబట్టి సర్వర్లు వేడెక్కకుండా చూడటానికి భారీగా నీరు అవసరమవుతుంది. తాగునీటిపై ఒత్తిడి పడకుండా ఉండేందుకు, ఇక్కడ మంచినీటికి బదులుగా శుద్ధి చేసిన మురుగునీటిని ఉపయోగించనున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ కి చెందిన 41 మురుగునీటి శుద్ధి కర్మాగారాల నుండి సుమారు 530 శుద్ధి చేసిన నీటిని రెండు వేర్వేరు పైప్‌లైన్‌ల ద్వారా ఈ డేటా సెంటర్ నగరానికి, పారిశ్రామిక ప్రాంతాలకు సరఫరా చేయడానికి ప్రణాళిక సిద్ధం చేశారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు డేటా సెంటర్లను కేవలం వెబ్‌సైట్‌లు, సాధారణ క్లౌడ్ స్టోరేజ్ కోసం వాడేవారు. కానీ నేడు జెనరేటివ్ ఏఐ, మెషిన్ లెర్నింగ్ వాడకం విపరీతంగా పెరిగింది. గతంలో ఒకే సర్వర్ ర్యాక్ 5 నుండి 15 కిలోవాట్ల విద్యుత్‌ను వినియోగించుకోగా, ప్రస్తుత జీపీయూ–ఆధారిత ఏఐ సిస్టమ్‌లకు 30 నుండి 120 కిలోవాట్ల విద్యుత్ అవసరం అవుతోంది. ఈ భారీ విద్యుత్ డిమాండ్‌ను తట్టుకోవడానికి ఈ ప్రాజెక్ట్‌లో కంపెనీలకు నిరంతరాయంగా 'ఓపెన్ యాక్సెస్ పవర్' అందించనున్నారు. హైదరాబాద్ ఇప్పటికే అమెజాన్, మైక్రోసాఫ్ట్, కంట్రోల్‌ఎస్, క్యాపిటాల్యాండ్, ఎస్‌టిటి గ్లోబల్, ఎన్‌టిటి డేటా వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్లకు నిలయంగా మారింది. ప్రస్తుతం ఇక్కడ 150 నుండి 200 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్లు పనిచేస్తుండగా, సుమారు 5 గిగావాట్ల సామర్థ్యం గల ప్రాజెక్టులు నిర్మాణ దశలో ఉన్నాయి. అంతేకాకుండా, తెలంగాణలో మరో 11 గిగావాట్లకు పైగా సామర్థ్యం గల ప్రతిపాదిత ప్రాజెక్టుల కోసం అవగాహన ఒప్పందాలు కుదిరాయి. విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని డేటా సెంటర్ సంస్థలకు ఓపెన్ యాక్సెస్ విధానంలో ప్రైవేటు విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి నేరుగా విద్యుత్ కొనుగోలు చేసే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. చందనవెల్లి, భారత్ ఫ్యూచర్ సిటీ, ఫ్యాబ్ సిటీ ప్రాంతాలు కూడా డేటా సెంటర్ క్లస్టర్లుగా అభివృద్ధి చెందుతున్నాయి.

# అయోధ్య విరాళాలు దుర్వినియోగంలో 8మంది అరెస్ట్

**న్యూఢిల్లీ,**

యోధ్యలోని రామమందిరానికి వచ్చిన విరాళాలను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఎనిమిది మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యుడు కృష్ణ మోహన్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా గురువారం పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేశారు. అనంతరం ఎఫ్‌ఐఆర్‌లో పేర్లున్న ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి వివరాలను రాబట్టేందుకు విచారణ చేపడుతున్నారు. ఈ మేరకు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. మరోవైపు, రామాలయ విరాళాల దుర్వినియోగం కేసులో సిట్ దర్యాప్తు అంత సంతృప్తిగా లేదని అయోధ్య ఆలయ పూజారులు అసహనం వ్యక్తం చేశారు. అయోధ్య రామాలయ విరాళాల దుర్వినియోగంపై ఏర్పాటైన సిట్ రెండు రోజుల క్రితం తమ ప్రాథమిక నివేదికను ఉత్తర్‌ప్రదేశ్ సర్కారుకు సమర్పించింది. నిందితులపై కఠినమైన చర్యలకు సిఫార్సు చేసింది. ఈ నేపథ్యంలో ఎనిమిది మందిపై పోలీసులు ఎఫ్‌ఐఆర్ నమోదు చేసి, వారిని అరెస్ట్ చేశారు. ఈ అరెస్టైన వ్యక్తుల్లో శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ జనరల్ సెక్రటరీ చంపత్‌రాయ్ డ్రైవర్ కూడా ఉన్నాడు. "అవినాశ్ శుక్లా, అనుకల్ప్ మిశ్రా, లవ్‌కుశ్ మిశ్రా, మనీశ్ కుమార్ యాదవ్, కరుణేశ్ పాండే, రామశంకర్ మిశ్రా, సుభాశ్ శ్రీవాస్తవ, రామశంకర్ యాదవ్‌లపై ఎఫ్‌ఐఆర్‌లో నమోదైంది. వీరంతా ఆలయానికి వచ్చిన విరాళాలు, విలువైన వస్తువులను లెక్కించే ప్రక్రియలో పాలుపంచుకున్నారు. గురువారం రాత్రి ఈ ఎనిమిది మందిని అరెస్టు చేశాం. తదుపరి విచారణ కొనసాగుతోంది. నిందితులందర్నీ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం" అని పోలీస్ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. రామమందిర విరాళాల దుర్వినియోగంపై ఆరోపణలపై ఎనిమిది మందిపై ఎఫ్‌ఐఆర్ నమోదైన నేపథ్యంలో అయోధ్య పూజారులు కీలక వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన వారికి కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారాన్ని త్వరగా, పారదర్శకంగా ముగించాలని కోరుతున్నారు. సిట్ దర్యాప్తు తీరుపై ఆధ్యాత్మిక ప్రవచనకర్త కర్పత్రి మహారాజ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సిట్ దర్యాప్తుతో తాను సంతృప్తి చెందలేదన్నారు. బాధితులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరారు. నిందితులను అయోధ్య విడిచి వెళ్లేలా చేయాలని డిమాండ్ చేశారు. "సిట్ నివేదిక సమర్పించిన తర్వాత ఎఫ్‌ఐఆర్ నమోదైంది. ఆ ఎఫ్‌ఐఆర్‌లో ఎనిమిది మంది పేర్లు ఉన్నాయి. ఈ కేసు తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఒకవేళ ఎవరైనా దోషులుగా తేలితే వారిపై చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం ఈ కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలి. నిందితులపై తీసుకునే చర్యలు రాబోయే శతాబ్దాల పాటు గుర్తుండిపోవాలి" అని కర్పత్రి మహారాజ్ పేర్కొన్నారు.

# పాస్‌పోర్ట్, ఆధార్‌ను ధ్రువీకరణ పత్రాలుగా గుర్తించాలి

## కేంద్ర విదేశాంగశాఖ ప్రకటన సరైంది కాదు

## కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కీలక వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ**

పాస్‌పోర్ట్ అనేది పౌరసత్వాన్ని నిర్ధరించే పత్రం కాదని కేంద్ర విదేశాంగశాఖ చేసిన ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. కేంద్రం చెబుతున్న విధానం చట్టపరంగా ఒక విచిత్రమైన పరిస్థితిని సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. పాస్‌పోర్ట్ పౌరసత్వానికి రుజువు కాదని, ఆధార్ కూడా పౌరసత్వాన్ని నిర్ధరించదని చెబితే, సాధారణ భారతీయుడు తన పౌరసత్వాన్ని ఎలా నిరూపించుకోవాలని ఆయన ప్రశ్నించారు. ఆ అంశంపై ఉన్న అయోమయాన్ని తొలగించేందుకు చట్టాల్లో సవరణలు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన 'పాస్‌పోర్ట్ సేవా దివస్' సందర్భంగా భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా విదేశీ ప్రయాణానికి ఉపయోగించే పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ధ్రువీకరణ పత్రం కాదని స్పష్టం చేసింది. ఆ ప్రకటన అనంతరం సామాజిక మాధ్యమాలు, రాజకీయ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది. దీనిపై శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించిన శశి థరూర్, కేంద్రం వైఖరిని ప్రశ్నిస్తూ పోస్టు చేశారు. ఇదిలా ఉండగా, ఆధార్ కార్డుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా ఆయన ప్రస్తావించారు. ఆధార్ అనేది వ్యక్తి గుర్తింపు, నివాసానికి సంబంధించిన పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి ఆధారం కాదని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని గుర్తు చేశారు. దీంతో ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం కోట్లాది మంది భారతీయులు ఒక విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఆ వివాదానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆయన కొన్ని సూచనలు కూడా చేశారు. చట్టాల్లో మార్పులు చేసి, ప్రభుత్వం రద్దు చేయనంత వరకు చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్ లేదా సాధారణ ఆధార్ కార్డును భారత పౌరసత్వానికి తుది ఆధారంగా గుర్తించాలని సూచించారు. అలాగే, భారతీయులు, నివాసితులకు ప్రత్యేక రంగు లేదా ప్రత్యేక గుర్తింపుతో ఉండే ఆధార్? కార్డులను యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా జారీ చేయాలని ప్రతిపాదించారు. ఈ విధంగా భారతీయ పౌరులు, పౌరులు కాని వారిని స్పష్టంగా వేరు చేయవచ్చని శశి థరూర్ అభిప్రాయపడ్డారు. ఆ తర్వాత సాధారణ ఆధార్ కార్డు లేదా చెల్లుబాటులో ఉన్న భారత పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ప్రభుత్వం గుర్తించవచ్చని చెప్పారు. దీంతో ఎన్నికల జాబితాల సవరణలు వంటి ప్రక్రియల్లో అనవసర వివాదాలు తగ్గుతాయని, పరిపాలనా ప్రక్రియలు మరింత సులభతరం అవుతాయని పేర్కొన్నారు. "ఈ రెండు పత్రాల్లో ఏదో ఒకటి ఉంటే భారత పౌరుడిగా గుర్తించే విధానాన్ని అమలు చేస్తే, పౌరసత్వంపై అనవసర చర్చలకు ముగింపు పడుతుంది. ప్రజలకు కూడా తమ గుర్తింపు విషయంలో పూర్తి చట్టపరమైన స్పష్టత లభిస్తుంది" అని శశి థరూర్ తన పోస్టులో పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, విదేశాంగ మంత్రిత్వ శాఖ బుధవారం నిర్వహించిన సమావేశంలో భారత పాస్‌పోర్ట్ ప్రధానంగా ప్రయాణ పత్రం మాత్రమేనని, అది పౌరసత్వానికి తుది ఆధారం కాదని వెల్లడించింది. అనంతరం గురువారం కూడా ఆ అంశంపై మరోసారి స్పష్టత ఇచ్చింది. ఇటీవల లేదా గత 12 ఏళ్లలో పాస్‌పోర్ట్‌ను పౌరసత్వ ధ్రువీకరణ పత్రంగా ఎప్పుడూ ప్రకటించలేదని తెలిపింది. దీనికి ఆధారంగా పాస్‌పోర్ట్ చట్టం–1967లోని సెక్షన్–20ను కేంద్రం ప్రస్తావించింది. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అవసరమైతే భారత పౌరుడు కాని వ్యక్తికీ కూడా కేంద్ర ప్రభుత్వం పాస్‌పోర్ట్ లేదా ప్రయాణ పత్రాన్ని జారీ చేయవచ్చని ఆ సెక్షన్‌లో స్పష్టంగా పేర్కొన్నట్లు వెల్లడించింది.

# పాఠశాలలు, పిల్లలపై దాడులు ఉపేక్షించం

## దాడులు చేసేవారిని వదిలిపెట్టొద్దు

## ఐరాసలో గళమెత్తిన భారత ప్రతినిధులు

**న్యూఢిల్లీ,**

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ ప్రాంతాల్లో నలిగిపోతున్న పిల్లలపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. సరిహద్దుల్లో యుద్ధాలు, అంతర్గత ఘర్షణల సమయంలో పాఠశాలలు, పిల్లలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసేవారిని వదిలిపెట్టొద్దని, చట్టం ముందు నిలబెట్టాలని భారత్ పేర్కొంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వేదికగా భారత్ ఈ మేరకు స్పష్టం చేసింది. కేవలం పిల్లలకు రక్షణ కల్పించడం మాత్రమే సరిపోదని, వారిపై అఘాయిత్యాలకు ఒడిగట్టే వారిని చట్టం ముందు నిలబెట్టి కఠినంగా శిక్షించినప్పుడే ఆ రక్షణకు పూర్తి అర్థం చేకూరుతుందని నొక్కి చెప్పింది. ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ భద్రతా మండలిలో జరిగిన "సంఘర్షణల ప్రభావితమైన పిల్లల విద్యా సంరక్షణ – నిబంధనల అమలు" అనే అంశంపై జరిగిన చర్చలో పాల్గొని ఆయన మాట్లాడారు. యుద్ధాలు, అంతర్గత కలహాల వల్ల తీవ్రంగా నష్టపోయేది భవిష్యత్తు తరమైన పిల్లలేనని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. భీకర ఘర్షణల సమయంలో కూడా విద్య అనేది పిల్లల ప్రాథమిక హక్కుగా కొనసాగాలని, దీన్ని ఏ శక్తీ హరించలేదని పర్వతనేని హరీశ్ స్పష్టం చేశారు. సమాజంలో శాశ్వత శాంతిని స్థాపించడంలో విద్య అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తుందని, సాయుధ పోరాటాల్లో పిల్లల ప్రాణాలను కాపాడటానికి, వారి విద్యా హక్కును రక్షించడానికి భారతదేశం ఎల్లప్పుడూ అగ్రభాగాన నిలుస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. పాఠశాలలపై బాంబుల వర్షం కురిపిస్తూ, బాల్యాన్ని చిదిమేస్తున్న శక్తుల పట్ల అంతర్జాతీయ సమాజం కఠినంగా వ్యవహరించకపోతే మానవాళికే ముప్పని హెచ్చరించారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు, హక్కుల ఉల్లంఘనలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన స్థాయికి చేరుకున్నాయని భారత్ గుర్తుచేసింది. ఈ మేరకు ఇటీవల ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ సమర్పించిన నివేదికలోని గణాంకాలను ప్రస్తావించింది. ఈ నివేదికలోని గణాంకాలు అంతర్జాతీయ సమాజపు సామూహిక వైఫల్యానికి అద్దం పడుతున్నాయని విచారం వ్యక్తం చేసింది. కేవలం ఒక సంవత్సర కాలంలోనే పిల్లలపై ఏకంగా 38,558 తీవ్రమైన మానవ హక్కుల ఉల్లంఘనలు జరిగాయని ఐరాస నివేదిక చెబుతోంది. వీటివల్ల ప్రపంచవ్యాప్తంగా 24,174 మంది పిల్లలు ప్రత్యక్షంగా నష్టపోయారు. ఇందులో 15,493 మంది బాలురు, 7,990 మంది బాలికలు ఉండగా, మిగిలిన వారి వివరాలు లభ్యం కాలేదు. ఐక్యరాజ్యసమితి ఈ రికార్డులను సేకరించడం ప్రారంభించిన తర్వాత, ఇంత భారీ సంఖ్యలో పిల్లలు హింసకు గురికావడం ఇదే మొదటిసారి. యుద్ధాలు, అంతర్గత కలహాలు జరిగే ప్రాంతాల్లో పిల్లలపై ఒకటి కంటే ఎక్కువసార్లు జరుగుతున్న దాడుల సంఖ్య కూడా ఏటా పెరిగిపోతోందని నివేదిక చెబుతోంది. యుద్ధ నిబంధనలను, అంతర్జాతీయ మానవతా చట్టాలను ఆయా పక్షాలు తుంగలో తొక్కుతున్నాయని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. అన్నింటికంటే దారుణమైన విషయం ఏమిటంటే, కేవలం ఒక్క ఏడాదిలోనే పాఠశాలలు, విద్యాసంస్థలపై జరిగిన దాడుల సంఖ్య 44 శాతం పెరిగాయి. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా దాదాపు 47.3 కోట్ల మంది పిల్లలు అంటే ప్రపంచంలోని ప్రతి ఆరుగురిలో ఒకరు యుద్ధ వాతావరణంలో బతుకుతున్నారు లేదా ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వలసపోతున్నారని ఐరాస నివేదిక చెప్పింది. వీరిలో 8.5 కోట్ల మందికి పైగా పిల్లలకు అసలు చదువుకునే భాగ్యమే లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది పిల్లల భవిష్యత్తును మాత్రమే కాదని, ఆయా దేశాల భవితవ్యాన్ని కూడా నాశనం చేస్తోందని భారత్ ఆవేదన వ్యక్తం చేసింది. దురదృష్టవశాత్తూ కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ బలగాలే బాధ్యతారహితంగా ఆసుపత్రులు, పాఠశాలలపై దాడులకు కారణమవుతున్నాయని ఐరాస నివేదిక స్పష్టం చేసింది.

# సమిష్టిగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దాం

**న్యూఢిల్లీ,**

భారత్, అమెరికా సంబంధాలలో కీలక పరిణామం జరిగింది. ఇరు దేశాల వ్యూహాత్మక సాంకేతిక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసుకునే ప్రయత్నంలో భాగంగా భారత్, అమెరికాలు ఒక రహస్య రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించాయి. ఈ మీటింగ్‌లో ఇరు దేశాల సీనియర్ ప్రభుత్వ అధికారులు, పారిశ్రామిక నాయకులు పాల్గొని ఏఐ, సెమీకండక్టర్ సరఫరా గొలుసులు, కీలక ఖనిజాల రంగాలలో సహకారాన్ని బలోపేతం చేయడంపై చర్చించారు. ఈ సమావేశంలో కలిసికట్టుగా ఏఐ పునాదులను పటిష్టం చేద్దామని ఇరు దేశాలు నిర్ణయించాయి. ఈ మీటింగ్ ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ అమెరికాలోని భారత రాయబార కార్యాలయం శుక్రవారం ఎక్స్‌లో పోస్ట్ పెట్టింది. "చిప్స్, కీలక ఖనిజాలు, ఏఐ రంగాలలో పనిచేస్తున్న భారతీయ, అమెరికన్ కంపెనీల బృందాన్ని ఉద్దేశించి అమెరికాలో భారత రాయబారి వినయ్ క్వాత్రా, ఐటీ కార్యదర్శి ఎస్. కృష్ణన్, వాణిజ్య శాఖ డిప్యూటీ అండర్ సెక్రటరీ బిల్ గైడెరా ప్రసంగించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశాన్ని యూఎస్‌లోని ఇండియన్ ఎంబసీ యూఎస్‌ఐఎస్‌పీఎఫ్, సిల్వారాడో పాలసీ యాక్సిలరేటర్ (పరిశోధనా సంస్థ)తో కలిసి నిర్వహించింది. ఈ మీటింగ్‌లో జరిగిన చర్చలలో విదేశాంగ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి నాగరాజ్ నాయుడు, యూఎస్‌ఐఎస్‌పీఎఫ్ అధ్యక్షుడు ముకేశ్? అఘి, ఇంధన శాఖ డిప్యూటీ అసిస్టెంట్ సెక్రటరీ క్రిస్టోఫర్ సల్దానా కూడా పాల్గొన్నారు. పెట్టుబడి వాతావరణాన్ని బలోపేతం చేయడం, ఏఐ రంగంలో ద్వైపాక్షిక సహకారాన్ని విస్తరించడంపై ఈ రౌండ్ టేబుల్ సమావేశం దృష్టి సారించింది"

PRGI NO: TGTEL/25/A5314
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక
ఎడిటర్ : లింగం రాజయ్య
బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# రూ.20 కోట్లతో మైనార్టీ గురుకుల భవనం ప్రారంభం.. నాణ్యమైన విద్యే లక్ష్యమన్న మంత్రులు

**హైదరాబాద్, జూన్ 27,(సమాచార యోగి న్యూస్):**

మైనార్టీ విద్యార్థులకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యతో పాటు ఆధునిక వసతులు కల్పించి, వారిని అన్ని రంగాల్లో పోటీతత్వానికి సిద్ధం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రులు ఉద్ఘాటించారు. శనివారం ఆదిలాబాద్ పట్టణంలోని బంగారుగూడలో రూ.20 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, బాలుర కళాశాల భవనాన్ని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఫహీమ్ ఖురేషీతో కలిసి లాంఛనంగా ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం నూతన భవనంలోని తరగతి గదులు, వసతి గదులు, భోజనశాల సహా ఇతర మౌలిక సదుపాయాలను మంత్రులు క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అత్యాధునిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. మైనార్టీ విద్యార్థులు విద్యనే ఆయుధంగా మలుచుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. విద్యా రంగంలో సమాన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్రంలోని మైనార్టీ విద్యాసంస్థలను మరింత బలోపేతం చేసే దిశగా నిరంతరం చర్యలు కొనసాగుతున్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సురక్షితమైన వసతి, ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన బోధనా వాతావరణం లాంటి సౌకర్యాలతో కూడిన ఈ తరహా విద్యాసంస్థల ద్వారా గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించే అవకాశాలు మరింత మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చాటుతూ కళాశాల ప్రాంగణంలో మంత్రులు మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా మొక్కలను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎంపీ జి. నగేష్, స్థానిక శాసనసభ్యుడు పాయల్ శంకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూష, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సంపాదకీయం...

# నాణ్యత, భవిత లక్ష్యంగా విద్యా సంస్కరణలు

ప్రభుత్వ పాఠశాలల పునర్వ్యవస్థీకరణ అంశం ప్రస్తుతం విద్యా రంగంలో అత్యంత చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ పాఠశాలలను సుమారు 27 వేల నుంచి 4 వేల వరకు తగ్గించి, చిన్న చిన్న పాఠశాలలను విలీనం చేసి మెరుగైన సౌకర్యాలు కలిగిన పెద్ద పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఒకవైపు ఉండగా, ప్రతి గ్రామం, తాండా, గూడెం, పల్లెలో పాఠశాల ఉండాలనే అభిప్రాయం మరోవైపు వినిపిస్తోంది. ఈ రెండు వాదనల వెనుక కూడా ప్రజాహితం, విద్యార్థుల భవిష్యత్తు, విద్యానాణ్యత అనే లక్ష్యాలే ఉన్నాయి. అందువల్ల ఈ సమస్యను కేవలం పాఠశాలల సంఖ్య తగ్గింపు లేదా పెంపు అనే కోణంలో కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన, అందుబాటులో ఉండే విద్య ఎలా అందించాలనే దృక్పథంతో చూడాలి. ప్రతి గ్రామంలో పాఠశాల ఉండాలనే వాదన వెనుక బలమైన సామాజిక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలకు చెందిన పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లి చదవడం అనేక సందర్భాల్లో కష్టసాధ్యమవుతుంది. చిన్న పిల్లలు రెండు లేదా మూడు కిలోమీటర్లు పాఠశాలకు వెళ్లాల్సి వస్తే, వారి హాజరు తగ్గే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా బాలికల చదువుపై ప్రతికూల ప్రభావం పడవచ్చు. విద్యార్థుల డ్రాపౌట్ రేటు కూడా తగ్గుతుంది. అందుకే స్వాతంత్ర్యం తర్వాత భారతదేశంలో ప్రతి గ్రామానికి ఒక పాఠశాల అనే లక్ష్యంతో ప్రభుత్వాలు ముందుకు సాగాయి. అయితే కాలం మారింది. నేటి విద్యా అవసరాలు గతంతో పోలిస్తే చాలా భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం కేవలం పిల్లలను పాఠశాలలో చేర్చడం మాత్రమే కాదు, వారికి నాణ్యమైన విద్య అందించడం కూడా అంతే ముఖ్యమైన అంశం. ఒకే ఉపాధ్యాయుడు ఐదు తరగతులకు బోధించే పాఠశాలలో విద్యార్థులు ఎంతవరకు నాణ్యమైన విద్యను పొందగలరనే ప్రశ్న సహజంగానే వస్తుంది. ఒక ఉపాధ్యాయుడు ఒకేసారి మొదటి తరగతి నుంచి ఐదవ తరగతి వరకు బోధన నిర్వహించడం చాలా కష్టం. బోధన, మూల్యాంకనం, రికార్డుల నిర్వహణ, ప్రభుత్వ కార్యక్రమాల అమలు వంటి బాధ్యతల మధ్య విద్యార్థులపై వ్యక్తిగత శ్రద్ధ చూపడం సాధ్యం కాదు. ఫలితంగా పిల్లలలో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాలు ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందకపోవచ్చు. మంచి తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం, డిజిటల్ విద్యా సదుపాయాలు కలిగిన పాఠశాలలను ఏర్పాటు చేయాలనే ఆలోచనలో కూడా గణనీయమైన ప్రయోజనాలు ఉన్నాయి. ఒకే ప్రాంగణంలో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండడం వల్ల ప్రతి తరగతికి ప్రత్యేక బోధన అందుతుంది. విద్యార్థుల మధ్య పోటీ వాతావరణం ఏర్పడుతుంది. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విజ్ఞాన ప్రదర్శనలు నిర్వహించే అవకాశం ఉంటుంది. ఉపాధ్యాయుల మధ్య పరస్పర సహకారం పెరుగుతుంది. మొత్తంగా విద్యా నాణ్యత మెరుగుపడే అవకాశం ఉంటుంది. అయితే నాణ్యత పేరుతో అందుబాటును పూర్తిగా విస్మరించడం కూడా సరైన పరిష్కారం కాదు. ఒక గ్రామంలోని చిన్న పాఠశాలను మూసివేసి, పిల్లలను 2 నుంచి 5 కిలోమీటర్ల దూరంలోని పాఠశాలకు పంపడం ముఖ్యంగా గిరిజన ప్రాంతాలు, అటవీ ప్రాంతాలు, కొండ ప్రాంతాల్లో ఇది పెద్ద సమస్యగా మారవచ్చు. ఆగని రైతుల అప్పులు, ఆత్మహత్యలు ాంజవతీఅంవఎవత్ అందువల్ల పాఠశాలల విలీన ప్రక్రియను యాంత్రికంగా కాకుండా స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని అమలు చేయాలి. ఈ సమస్యకు సానుకూలమైన, సమతుల్యమైన పరిష్కారం ఏమిటంటే, అందుబాటు, నాణ్యత అనే రెండు లక్ష్యాలను కలిపి ముందుకు వెళ్లడం. జనాభా అధికంగా ఉన్న ప్రాంతాల్లో చిన్న పాఠశాలలను విలీనం చేసి పూర్తి స్థాయి పాఠశాలలను ఏర్పాటు చేయవచ్చు.

అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

## ఆట







# వన్డే ప్రపంచకప్ 2027లో రో-కో ఆడాలి

వన్డే ప్రపంచకప్ 2027లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఆడటంపై వస్తున్న పుకార్లకు రవిచంద్రన్ అశ్విన్ గట్టి కౌంటర్ ఇచ్చాడు. వీరిద్దరిపై పనిగట్టుకుని కొందరు నెగెటివ్ ప్రచారం చేస్తున్నారని మండిపడ్డాడు. తన వ్యక్తిగత అభిప్రాయం ప్రకారం వచ్చే ప్రపంచకప్‌లో రో-కో కచ్చితంగా ఆడాలని స్పష్టం చేశాడు. అలాగే బీసీసీఐ సెలక్టర్లు కూడా వీరి భవితవ్యంపై ఇప్పుడే ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటే.. ఎలాంటి గందరగోళం లేకుండా వారు పూర్తి నమ్మకంతో టోర్నీకి సిద్ధమవుతారని అశ్విన్ సూచించాడు.టీమిండియా స్టార్ ప్లేయర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ .. భవితవ్యంపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ కీలక వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్ 2027లో ఆడటమే లక్ష్యంగా రోహిత్, కోహ్లీ అడుగులు వేస్తున్నారు. కానీ వారు ఈ మెగా టోర్నీలో ఆడతారా.. లేదా అనే అంశంపై బీసీసీఐ ఇప్పటివరకు స్పష్టత ఇవ్వడం లేదు.

# వైభవ్ సూర్యవంశీకి ప్రత్యేక డ్రెస్సింగ్ రూమ్

భారత సీనియర్ క్రికెట్ జట్టులోకి దూసుకొచ్చిన 15 ఏళ్ల ఓపెనింగ్ బ్యాటింగ్ సంచలనం వైభవ్ సూర్యవంశీ అరంగేట్రానికి ముందే అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. త్వరలో జరగబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టీ20 సిరీస్‌ల కోసం భారత జట్టులో చోటు దక్కించుకున్న ఈ టీనేజ్ స్టార్, బ్రిటన్ పర్యటనలో ఒక వింతైన పరిస్థితిని ఎదుర్కోబోతున్నాడు. అతను మైనర్ (చిన్నపిల్లవాడు) కావడంతో అక్కడి 'మైనర్ల రక్షణ నిబంధనల' ( ప్రకారం అతనికి పర్యటన పొడవునా ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. యునైటెడ్ కింగ్‌డమ్ క్రికెట్ నిబంధనల ప్రకారం, 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీని 'అండర్-16' ఆటగాడిగా (మైనర్‌గా) పరిగణిస్తారు, పెద్దవాడిగా కాదు. బ్రిటన్ చట్టాల ప్రకారం మైనర్లయిన ఆటగాళ్లు వయసులో పెద్దవారైన మిగతా జట్టు సభ్యులతో కలిసి డ్రెస్సింగ్ రూమ్‌లను గానీ, షవర్ (స్నానపు) గదులను గానీ పంచుకోవడానికి వీల్లేదు.






# అక్షితా రాజ్‌తో ఆకాశ్ దీప్ వివాహం

భారత పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల పెళ్లి చేసుకున్నాడు. తన పెళ్లికి సంబంధించిన వీడియోలు, ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అయితే పెళ్లిక హాజరైన ఓ అతిథి రోహిత్, కోహ్లి, ధోనీని ఎందుకు పిలవలేదు అంటూ అడగ్గా.. ఆకాశ్ దీప్ చమత్కారంగా సమాధానమిచ్చాడు. వారణాసికి వాళ్లు వచ్చి ఉంటే పెళ్లి ఎవరైనా జరిగనిచ్చేవారా? అంటూ ఫన్నీగా చెప్పాడు. ప్రస్తుతం గాయాల భారిన పడ్డ ఆకాశ్ దీప్ జట్టులో చోటు కోల్పోయాడు.టీమిండియా పేస్ బౌలర్ ఆకాశ్ దీప్ ఇటీవల వారణాసిలో అంగరంగ వైభవంగా అక్షితా రాజ్‌ను వివాహం చేసుకున్నాడు. తన పెళ్లి వేడులకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేశాడు. అభిమానులు, టీమిండియా ఫ్యాన్స్ అందరూ ఆకాశ్‌కు కామెంట్స్ రూపంలో శుభాకాంక్షలు తెలిపారు. అయితే, ఈ వివాహానికి హాజరైన ఓ అతిథి ఆకాశ్ దీప్‌ను ఓ ఆసక్తికర ప్రశ్న అడగ్గా, అంతకంటే ఇంట్రెస్టింగ్ ఆన్సర్ ఇచ్చాడు ఆకాశ్ దీప్.విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీని వివాహానికి ఎందుకు ఆహ్వానించలేదంటూ ఒక అతిథిని ఆకాశ్ దీప్‌ను ప్రశ్నించాడు. దానికి ఆకాశ్ దీప్ సరదాగా స్పందిస్తూ వాళ్లు వస్తే ఇక్కడ వారణాసిలో పెళ్లి జరగనిస్తారా? అంటూ ఫన్నీగా జవాబిచ్చాడు. ధోనీ, విరాట్, రోహిత్ వంటి స్టార్ క్రికెటర్లు పెళ్లికి హాజరైతే భారీ సంఖ్యలో అభిమానులు తరలివస్తారు.. అప్పుడు పెళ్లి వేడుక ప్రశాంతంగా సాగదు కదా అన్న అర్థంలో ఆకాశ్ దీప్ చమత్కారంగా కామెంట్స్ చేశాడు.

## తెలంగాణ నీటి వాటాపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టత ఇవ్వాలి: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు

రాష్ట్ర న్యాయమైన నీటి వాటా, సాగునీటి ప్రాజెక్టుల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన.. ఇటీవల కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌తో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమైన నేపథ్యంలో, అసలు ఏయే ప్రాజెక్టుల గురించి వారు చర్చించారో బహిర్గతం చేయాలని కోరారు. పొరుగు రాష్ట్రాలు నిర్మిస్తున్న ప్రాజెక్టుల వల్ల తెలంగాణకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా కర్ణాటక రాష్ట్రం ప్రతిపాదిస్తున్న 35 టీఎంసీల నవేలి రిజర్వాయర్‌తో పాటు, ఏపీ సర్కారు చేపడుతున్న 20 టీఎంసీల సామర్థ్యం గల గుండ్రేవుల ప్రాజెక్టు వల్ల రాష్ట్రానికి దక్కాల్సిన 15.9 టీఎంసీల నీటి వాటాపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని, దీనిపై ముఖ్యమంత్రి వెంటనే సమాధానం చెప్పాలని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు, బీజేపీ జాతీయ నాయకుడు నితిన్ నబిన్ ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో పర్యటించనున్నట్లు రామచందర్‌రావు తెలిపారు. ఇందులో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లాలో నూతనంగా నిర్మించిన బీజేపీ జిల్లా కార్యాలయాన్ని ఆయన స్వయంగా ప్రారంభిస్తారని, అదే వేదికపై నుంచి రాష్ట్రంలోని మరో 9 జిల్లాల బీజేపీ కార్యాలయాలను వర్చువల్ విధానంలో లాంఛనంగా ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు.

## కోరుట్లకు ఫైర్ స్టేషన్ అత్యవసరం: ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



కోరుట్ల పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజల భద్రత దృష్ట్యా కోరుట్లలో తక్షణమే అగ్నిమాపక కేంద్రాన్ని (ఫైర్ స్టేషన్) ఏర్పాటు చేయాలని కోరుట్ల శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన హైదరాబాద్‌లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి ఈ మేరకు ఒక వినతిపత్రం అందజేశారు. ఇటీవల కోరుట్ల పరిధిలోని పలు గ్రామాల్లో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదాల వల్ల భారీ స్థాయిలో ఆస్తి నష్టం సంభవించిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించడానికి కోరుట్లలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయడం అత్యంత ఆవశ్యకమని ఆయన వివరించారు. కోరుట్లలో కొత్తగా అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయడం ద్వారా ప్రమాదాలు జరిగిన వెంటనే సిబ్బంది సకాలంలో ఘటనా స్థలానికి చేరుకునేందుకు వీలుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. తద్వారా కోరుట్లతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సైతం అత్యవసర సమయాల్లో వేగవంతమైన సేవలు అందించవచ్చని ఆయన విన్నవించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని త్వరితగతిన ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు సహకరించాలని మంత్రికి ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## పల్స్ పోలియో..సర్వం సిద్ధం

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో నేడు జరగనున్న జాతీయ పల్స్ పోలియో కార్యక్రమానికి అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి వెల్లడించారు. జిల్లాలో 0 నుంచి 5 ఏళ్లలోపు వయసున్న ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా పోలియో చుక్కలు వేయడమే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఆదివారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బూత్‌లలో పోలియో చుక్కలు వేస్తారని, ఆ రోజు రాని చిన్నారులను గుర్తించి 29, 30 తేదీల్లో ఇంటింటికీ తిరిగి చుక్కలు వేస్తారని వివరించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 48,28,324 జనాభా ఉండగా, అందులో 0-5 ఏళ్లలోపు వయసున్న 5,31,328 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు డీఎంహెచ్‌ఓ తెలిపారు. ముఖ్యంగా వలస కార్మికులు, సంచార జాతులు నివసించే 300 హైరిస్క్ ప్రాంతాల్లోని 10,717 మంది చిన్నారులకు ప్రత్యేక బృందాల ద్వారా సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం జిల్లావ్యాప్తంగా 1,203 పల్స్ పోలియో బూత్‌లు, 40 మొబైల్ బృందాలు, 31 ట్రాన్సిట్ పాయింట్లు, 32 కోల్డ్ చైన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలియో బూత్‌లలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుంది. పోలియో చుక్కల పంపిణీకి మొత్తం 5,016 మంది సిబ్బంది సేవలందించనున్నారు. ఇందులో ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, వాలంటీర్లు, నర్సింగ్ విద్యార్థులతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల సిబ్బంది కూడా భాగస్వాములవుతున్నారు. తొలిరోజు ప్రతి బూత్‌లో నలుగురు సభ్యులు, ఆ తర్వాత జరిగే ఇంటింటి సర్వేలో ఇద్దరు సభ్యులతో కూడిన బృందాలు పనిచేస్తాయి. కార్యక్రమ పర్యవేక్షణ కోసం 9 మంది జిల్లా స్థాయి అధికారులు, 120 మంది




రూట్ సూపర్ వైజర్లను నియమించారు. అవసరమైన 29,166 పోలియో వ్యాక్సిన్ వయల్స్‌ను సిద్ధంగా ఉంచినట్లు అధికారులు పేర్కొన్నారు. గతంలో ఎన్నిసార్లు పోలియో చుక్కలు వేయించినప్పటికీ, ఈ జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో కూడా చిన్నారులకు తప్పనిసరిగా వేయించి పోలియో రహిత జిల్లా నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ ఉమా గౌరి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కౌశిక్ విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు భారత్‌కు రానున్న ట్రంప్

### అమెరికా రాయబారి సెర్గియో గోర్ వెల్లడి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వచ్చే ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఆయన ఈ పర్యటనకు రానున్నట్లు భారత్‌లోని అమెరికా రాయబారి (యూఎస్ అంబాసిడర్) సెర్గియో గోర్ స్పష్టం చేశారు. అయితే, ఈ పర్యటనకు సంబంధించిన కచ్చితమైన తేదీలు, షెడ్యూల్ ఇంకా ఖరారు కాలేదని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ట్రంప్ భారత్‌లో పర్యటించేందుకు అత్యంత ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. ఇటీవల తాను శ్వేతసౌధంలోని ఓవల్ ఆఫీసులో అధ్యక్షుడిని కలిసినప్పుడు, ఇండియాకు ఎప్పుడు వెళ్తున్నాం అని ట్రంప్ తనను ఎంతో ఆసక్తిగా అడిగారని సెర్గియో గోర్ వెల్లడించారు. అమెరికా అధ్యక్షుడికి భారత్ పట్ల ఉన్న సానుకూల దృక్పథానికి ఇది అద్దం పడుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం అమెరికా, భారత్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయని దౌత్యవేత్త గుర్తుచేశారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు ట్రంప్ మధ్య కేవలం రాజకీయపరంగానే కాకుండా వ్యక్తిగతంగానూ మంచి స్నేహబంధం ఉందని, గతంలో ప్రారంభమైన ఆ స్నేహం భవిష్యత్తులోనూ మరింత దృఢంగా కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆ ఇద్దరు అగ్రనేతలు మాట్లాడుకున్న ప్రతిసారీ అది రెండు దేశాలకూ ఒక గొప్ప సందర్భం అవుతుందని ప్రశంసించారు. భారత్‌లో అమెరికా దౌత్యవేత్తగా తాను అడుగుపెట్టిన నాటి నుంచి ఇరు దేశాల బంధాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నానని, రెండు దేశాలకు సమాన ప్రయోజనం చేకూరేలా (విన్-విన్) అవకాశాలను మెరుగుపరుస్తున్నామని సెర్గియో గోర్ వివరించారు.

## ఇంటి నంబర్‌కు రూ.25 వేల లంచం..

### ఏసీబీకి అడ్డంగా దొరికిన పంచాయతీ కార్యదర్శి



తెలంగాణ రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు లంచగొండుల భరతం పడుతున్నప్పటికీ కొందరు అధికారుల తీరు ఏమాత్రం మారడం లేదు. రాష్ట్రస్థాయి అధికారుల నుంచి గ్రామస్థాయి సిబ్బంది వరకు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నారు. తాజాగా ఖమ్మం జిల్లాలో ఇంటి నంబర్ కేటాయించడానికి ఓ గ్రామ పంచాయతీ కార్యదర్శి భారీగా లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఖమ్మం జిల్లా ముదిగొండ మండల పరిధిలోని బాణపురం గ్రామ పంచాయతీలో ఓ వ్యక్తి తన నూతన గృహానికి ఇంటి నంబర్ కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నాడు. అయితే , ఆ పని చేసి పెట్టేందుకు గ్రామ కార్యదర్శి సురేశ్ బాధితుడి నుంచి ఏకంగా రూ. 25 వేలు లంచంగా డిమాండ్ చేశాడు. అంతమొత్తం ఇచ్చుకోలేని సదరు బాధితుడు నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా వ్యూహంతో వల పన్నారు. పథకం ప్రకారం బాధితుడి నుంచి గ్రామ కార్యదర్శి సురేశ్ రూ. 25 వేలు లంచం తీసుకుంటుండగా అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్న ఏసీబీ అధికారులు, పంచాయతీ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగుతోందని, పూర్తి వివరాలు ఇంకా వెల్లడికావాల్సి ఉందని సమాచారం.

## కొత్త ఫ్లాట్ చూసి వస్తుండగా విషాదం..

### మీర్ పేట్ లో ఐదో అంతస్తు నుంచి కూలిన లిఫ్ట్.. 8 మందికి తీవ్ర గాయాలు

హైదరాబాద్లో ఘోర ప్రమాదం జరిగింది. అపార్ట్మెంట్లో ఫ్లాట్ చూసి తిరిగి వస్తున్న ఒకే కుటుంబానికి చెందిన వారిని లిఫ్ట్ ప్రమాదం రూపంలో మృత్యువు వెంటాడింది. ఐదో అంతస్తు నుంచి లి ఒక్కసారిగా కిందకు కూలిపోవడంతో ట ఎనిమిది మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. రాచకొండ కమిషనరేట్ మీర్ పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హనుమాన్ నగర్లో ఈ విషాదం చోటుచేసుకుంది. జ్యుడీషియల్ డిపార్ట్మెంట్ సి ఏ ఒ గా పనిచేసి రిటైర్ అయిన తిరునగరి నరసింహస్వామి.. కొత్త ఫ్లాట్ కొనుగోలు చేద్దామనుకున్నారు. ఇందుకోసం తన బంధువులతో కలిసి, ఎస్టేట్ ఏజెంట్ దిలీప్ కుమార్ ద్వారా హనుమాన్ నగర్ లోని ఓ అపార్ట్మెంట్కు వచ్చారు. బిల్డింగ్ లోని 501 నంబర్ ఫ్లాటు పరిశీలించేందుకు వీరంతా లిఫ్ట్ ఐదో అంతస్తుకు వెళ్లారు. ఫ్లాట్ చూసుకున్న తర్వాత.. ఎనిమిది మంది బంధువులు కలిసి తిరిగి కిందకు వచ్చేందుకు అదే లిఫ్ట్ ఎక్కారు. అయితే, నాలుగో అంతస్తుకు రాగానే లిఫ్ట్ ఒక్కసారిగా ఆగిపోయింది.. మరుక్షణమే ఊహించని విధంగా నేరుగా గ్రౌండ్ ఫ్లోర్కు కూలిపోయింది. లిఫ్ట్ బలంగా కిందపడటంతో అందుల ఉన్న వారంతా తీవ్రంగా గాయపడి ఆర్తనాదాలు చేశారు. ప్రమాదం గమనించిన స్థానికులు, క్షతగాత్రులను వెంటనే ఎల్బీనగర్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో తిరునగరి నరసింహస్వామి, పద్మిని, వెంకటేశ్వర్లు, నిర్మల, గోపాలస్వామి, రేణుక, పద్మ, శోభ ఉన్నారు. బాధితుల్లో ఎక్కువ మంది వృద్ధులే కావడంతో గాయాల తీవ్రత ఎక్కువగా ఉంది. వీరిలో ఒకరి పరిస్థితి అత్యంత ఆందోళనకరంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనపై సమాచారం అందుకున్న మీర్పేట్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షుణ్ణంగా పరిశీలించారు. లిఫ్ట్ సామర్థ్యానికి మించి జనం ఎక్కడం వల్లే ఈ ప్రమాదం జరిగిందా? లేక అపార్ట్మెంట్లో లిఫ్ట్ నిర్వహణ లోపా న సాంకేతిక సమస్యలు ఉన్నాయా? అనే కోణంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఓటరు గణన ఫారం.. తప్పుల్లేకుండా పూర్తి చేద్దాం ఇలా..

### మూడు దశల్లో సులభంగా ఫారం నింపే విధానం జత చేయాల్సిన ధ్రువపత్రాలు తప్పనిసరి

కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ - 2026 (ఎస్ఆర్)లో కీలకంగా మారిన ఎన్యుమరేషన్ (గణన) ఫారం పూరించడంపై ఓటర్లలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు అందజేస్తున్న ఈ ఫారంలో ఏయే వివరాలు నింపాలి, ఏయే పత్రాలు జత చేయాలి అనే అంశాలపై సరైన అవగాహన లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఆ ఫారంలో ఎన్ని భాగాలు ఉంటాయి? వాటిని ఎలా సులభంగా పూరించాలో వివరంగా తెలుసుకుందాం.

**ఒకటో భాగం..**

భారత ఎన్నికల సంఘం జారీ చేసిన ఈ గణన ఫారం మూడు దశల్లో ఉంటుంది. ఇందులో మొదటి భాగాన్ని ఎన్నికల అధికారి పూరించాల్సి ఉంటుంది. ఓటరుకు సంబంధించిన వివరాలన్నీ ఇందులో ముందుగానే ముద్రించి ఉంటాయి. కాబట్టి ఓటరు చేయాల్సిందల్లా.. ఫారంలో కుడి పక్కన ఉన్న గడిలో తమ ప్రస్తుత పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా అతికించడమే.

**రెండో భాగం..**


ఫారంలోని రెండో భాగంలో ప్రధానంగా రెండు బాక్సులు ఉంటాయి. 2002 నాటికే మీకు ఓటు హక్కు ఉంటే, మొదటి బాక్సులో ఆ వివరాలు పూరించాలి. మీ పేరు, ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) నెంబరు, బంధువు పేరు, వారితో మీకున్న బంధుత్వం, జిల్లా, రాష్ట్రం, శాసనసభ నియోజకవర్గం పేర్లు రాయాలి. అలాగే 2002 నాటి ఓటర్ల జాబితాలోని నియోజకవర్గం సంఖ్య, భాగం సంఖ్య (పోలింగ్ స్టేషన్ నెంబర్), క్రమసంఖ్య తదితర వివరాలు నమోదు చేయాలి. ఒకవేళ 2002 నాటి జాబితాలో మీ పేరు లేకపోతే, పక్కనున్న రెండో బాక్సులో మీ తల్లి, తండ్రి, తాత లేదా నాయనమ్మలలో ఎవరిదైనా 2002 నాటి ఓటరు వివరాలు పూరించాలి. వారి ఫోటో గుర్తింపు కార్డు నెంబరు, పేరు తదితర సమాచారంతో పాటు 2002 ఓటర్ల జాబితా వివరాలను స్పష్టంగా పేర్కొనాలి. తెలంగాణలోనే కాకుండా దేశంలో ఎక్కడ ఉన్నా సరే గత 2002 నాటి వివరాలు చేర్చాల్సి ఉంటుంది.

**మూడో భాగం..**

ఈ భాగంలో ఓటరు ప్రస్తుత పూర్తి వివరాలు నమోదు చేయాలి. పుట్టిన తేదీ, ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, తండ్రి లేదా సంరక్షకుడి పేరు, వారి ఓటరు కార్డు నెంబర్, తల్లి పేరు, ఆమె ఓటరు కార్డు నెంబర్, వివాహితులైతే జీవిత భాగస్వామి పేరు, వారి ఓటరు కార్డు నెంబర్ తప్పనిసరిగా వేయాలి. ఒకవేళ 2002 నాటి ఓటరు వివరాలు తెలియకపోతే 'జశీవతీం.వషఱ.ఱఅ' వెబ్‌సైట్‌లో వెతకవచ్చు. అక్కడ కూడా వివరాలు లభించకపోతే, రెండో భాగాన్ని ఖాళీగా వదిలేసి, మూడో భాగంలో ప్రస్తుత వివరాలు నమోదు చేయాలి. అనంతరం పుట్టిన తేదీకి సంబంధించిన ధ్రువపత్రాలను ఫారంతో పాటు బీఎల్‌ఓకు తప్పకుండా అందజేయాలి.

**జత చేయాల్సిన ధ్రువపత్రాలు..**

ఓటర్లు తమ వయసును బట్టి సంబంధిత సర్టిఫికెట్లను అధికారులకు సమర్పించాల్సి ఉంటుంది. 1987 జూలై 1వ తేదీకి ముందు పుట్టిన వారు తమ సొంత వయసు ధ్రువీకరణ పత్రం ఇస్తే సరిపోతుంది. 1987 జూలై 1 నుంచి 2004 డిసెంబరు 2వ తేదీ మధ్య జన్మించిన వారు తమ సొంత సర్టిఫికెట్‌తో పాటు తల్లి లేదా తండ్రిలో ఒకరి సర్టిఫికెట్ జత చేయాలి. ఇక 2004 డిసెంబరు 2 తర్వాత పుట్టిన యువ ఓటర్లు అయితే, తమ సొంత సర్టిఫికెట్‌తో పాటు తల్లిదండ్రులు ఇద్దరి సర్టిఫికెట్లు తప్పనిసరిగా అధికారులకు అందించాల్సి ఉంటుంది.



## పలు శుభకార్యక్రమాలలో పాల్గొన్న సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి









రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో శనివారం పలు శుభకార్యక్రమాలలో సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి పాల్గొన్నారు. కుర్ర సత్తయ్య- కుమారి కూతురు వరపూజా వేడుకలలో, ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం చేస్తున్న వీరవేణి మౌనిక - రమేష్ నూతన గృహప్రవేశ వేడుకలలో,పులి లక్ష్మి- తిరుపతి నూతన గృహప్రవేశ వేడుకలలో సర్పంచ్ పాల్గొన్నారు. నూతనంగా గృహప్రవేశం చేసిన వారికి సర్పంచ్ నూతన వస్త్రాలు అందజేశారు. సొంత ఇంటి కల నెరవేరినందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు మరియు కుటుంబసభులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో హెల్ప్‌లైన్ సమాచార బోర్డు ఆవిష్కరణ

ప్రజలకు అత్యవసర సేవలను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన హెల్ప్‌లైన్ నంబర్లతో కూడిన సమాచార బోర్డును ఏర్పాటు చేశారు. ఈ హెల్ప్‌లైన్ సమాచార బోర్డును ప్రత్యేక అధికారి శబ్యసాచి ఘోష్ శనివారం లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మాట్లాడుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు ప్రభుత్వం ఈ హెల్ప్‌లైన్ సేవలను ఏర్పాటు చేసిందని, ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అంతేకాకుండా, ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మండల కార్యాలయాలు, మున్సిపాలిటీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర ప్రధాన ప్రజా ప్రదేశాల్లో కూడా ఈ హెల్ప్‌లైన్ సమాచార బోర్డులను ఏర్పాటు చేసి విస్తృత ప్రచారం కల్పిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. కిరణ్మయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత, ముఖ్య ప్రణాళిక అధికారి సౌమ్య, ఇతర వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రం తెస్తున్న కొత్త ఉపాధి చట్టంపై తెలంగాణ సమరశంఖం:మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'వీబీ-జీ రామ్-జీ చట్టం-2025'ను యథాతథంగా అంగీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి తేల్చి చెప్పారు. రాష్ట్రాల అధికారాలను హరించే ఈ చట్టంపై అవసరమైతే సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో పాటు, కర్ణాటక, కేరళ రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి పోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో శనివారం మంత్రి ఉత్తమ్ అధ్యక్షతన రెండో మంత్రివర్గ ఉపసంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు దనసరి అనసూయ సీతక్క, తుమ్మల నాగేశ్వరరావు, గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు దానకిశోర్, డి. దివ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కేంద్రం తీసుకువస్తున్న ఈ కొత్త చట్టం కేవలం సవరణ మాత్రమే కాదని, భారత రాజ్యాంగంలోని సమాఖ్య స్ఫూర్తిపై జరుగుతున్న ప్రత్యక్ష దాడి అని మండిపడ్డారు. రాష్ట్రాల అధికారాలను లాక్కుని గ్రామీణాభివృద్ధిని పూర్తిగా కేంద్రీకరించాలనే కుట్ర ఇందులో దాగి ఉందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీల భవిష్యత్తును తాకట్టు పెట్టే ఈ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ తలవంచి అమలు చేయదని, ప్రజల ప్రయోజనాలే తమకు అత్యంత ప్రాధాన్యమని ఆయన ఉద్ఘాటించారు. కొత్త చట్టంలోని పలు నిబంధనలు రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని న్యాయ నిపుణులు ఉపసంఘానికి వివరించిన నేపథ్యంలో, న్యాయపోరాటానికి ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ ఒక్కటే కాకుండా, సమాఖ్య వ్యవస్థను గౌరవించే ఇతర రాష్ట్రాలతో కలిసి ఉమ్మడి రాజకీయ, న్యాయపరమైన కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న దాదాపు 20 పౌరసంఘాలు సైతం కేంద్రం ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించాయి. 60 రోజుల ఉపాధి పరిమితిని తోసిపుచ్చుతూ, ప్రతి గ్రామీణ కుటుంబానికి కనీసం 200 రోజుల ఉపాధి హక్కు కల్పించడంతో పాటు చట్టబద్ధమైన కనీస వేతనాలు చెల్లించాలని, అవసరమైతే తెలంగాణ సొంతగా ఉపాధి హామీ చట్టాన్ని తీసుకురావాలని ఆ సంఘాలు ప్రభుత్వాన్ని కోరాయి.

# నైబర్‌హుడ్ కేంద్రాలతో మా పిల్లలకు సరికొత్త జీవితం..

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డి.అనసూయ సీతక్కల నేతృత్వంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'నైబర్‌హుడ్ కేంద్రాలు' దివ్యాంగ చిన్నారుల జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపుతున్నాయి. సెర్ప్ ఆధ్వర్యంలో మండల మహిళా సమాఖ్యల ద్వారా విజయవంతంగా నిర్వహించబడుతున్న ఈ కేంద్రాలు.. రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లో సుమారు 3,000 మంది దివ్యాంగ చిన్నారులకు అద్భుతమైన సేవలు అందిస్తున్నాయి. బుద్ధిమాంద్యం, ఆటిజం, సెరిబ్రల్ పాల్సీ వంటి సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు దూరభారం లేకుండా వారి ఇళ్ల సమీపంలోనే ఉచితంగా ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య, కౌన్సెలింగ్, నైపుణ్యాభివృద్ధి వంటి సేవలను అందిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా తమ పిల్లల జీవితాలు ఎంతగానో మారాయని, వారి భవిష్యత్తుపై తమకు కొత్త ఆశలు చిగురించాయని పలువురు తల్లిదండ్రులు ఆనందభాష్పాలతో తమ భావోద్వేగాలను పంచుకున్నారు. తమ పిల్లల పరిస్థితి చూసి ఒకప్పుడు నిత్యం ఆందోళన చెందేవాళ్లమని, కానీ ఇప్పుడు వారు సాధిస్తున్న అద్భుతమైన పురోగతి తమ కుటుంబాల్లో ఎంతో సంతోషాన్ని నింపిందని వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రఘునాథపల్లి మండలానికి చెందిన మమత తన కుమారుడి స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని వివరిస్తూ..ఇతర పిల్లలు చేసే కనీస పనులు కూడా నా కొడుకు చేయలేకపోయేవాడు. కనీసం వస్తువులను కూడా చేత్తో సరిగ్గా పట్టుకోలేకపోయేవాడు. మా ఊరిలో నైబర్‌హుడ్ కేంద్రం ప్రారంభించిన తర్వాత ప్రతిరోజూ వాడిని అక్కడికి తీసుకెళ్లడం మొదలుపెట్టాం. అక్కడ స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ అందించారు. ఇప్పుడు వాడు టాయిలెట్‌కి



వెళ్లాలన్నా స్వయంగా చెప్పగలుగుతున్నాడు, వస్తువులను కూడా నమ్మకంగా పట్టు కోగలుగుతున్నాడు. అంతకంటే సంతోషం ఏంటంటే.. జిల్లా స్థాయి క్యారమ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ స్థానం సాధించి, ఆ తర్వాత దోమలగూడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ మొదటి స్థానంలో నిలిచాడు. ఒకప్పుడు క్యారమ్ స్ట్రైకర్ కూడా పట్టుకోలేని నా బిడ్డ ఇప్పుడు స్టేట్ లెవల్ ఛాంపియన్ అయ్యాడు.. మా ఆనందానికి అవధులు లేవు" అంటూ ఆమె ఉద్వేగానికి లోనయ్యారు. రాజాపూర్‌కు చెందిన శిరీష తన కుమారుడు కృపాకర్ సాధించిన అద్భుతమైన పురోగతి గురించి మాట్లాడుతూ..నా కొడుకు నడవలేకపోయేవాడు, మాట్లాడటం కూడా చాలా కష్టంగా ఉండేది. రోజూ నైబర్‌హుడ్ కేంద్రానికి తీసుకెళ్లగా అక్కడ ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ అందించారు. వాడిలో వచ్చిన మార్పు నిజంగా అద్భుతం. ఇప్పుడు వాడు సొంతంగా నడుస్తున్నాడు, స్పష్టంగా మాట్లాడుతున్నాడు, ఇతర పిల్లల్లాగే బడికి వెళ్తున్నాడు. ఇలాంటి రోజు వస్తుందని మేం కలలో కూడా ఊహించలేదు. ఈ కేంద్రం మా బిడ్డకు కొత్త జీవితాన్ని ఇచ్చింది. వాడి ఎదుగుదలను చూస్తుంటే మా కుటుంబం మొత్తానికి భవిష్యత్తుపై కొండంత ఆశ, ధైర్యం కలుగుతున్నాయి అని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా దివ్యాంగ చిన్నారుల ఇళ్లకు చేరువగా థెరపీ, పునరావాసం, ఆశలను తీసుకొస్తున్న నైబర్‌హుడ్ కేంద్రాల ద్వారా జరుగుతున్న జీవితకాల మార్పులకు ఈ తల్లుల భావోద్వేగ భరితమైన మాటలే ప్రత్యక్ష నిదర్శనం.

# దివ్యాంగులకు జాలి కాదు.. సమాన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి సీతక్క

దివ్యాంగుల పట్ల జాలి చూపడం కాకుండా, సమాజ అభివృద్ధిలో వారికి సమాన అవకాశాలు, భాగస్వామ్యం కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డి. అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. దివ్యాంగుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన హెలెన్ కెల్లర్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ దిశగా మరో కీలక అడుగు వేసింది. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 14 నైబర్‌హుడ్ సెంటర్లకు కేటాయించిన ఉచిత ఈ-ఆటోలను మంత్రి సీతక్క లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ దాన కిషోర్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, కృష్ణమూర్తి, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.






హెలెన్ కెల్లర్ జీవితం ప్రపంచానికే ఆదర్శమని మంత్రి సీతక్క కొనియాడారు. చిన్న వయసులోనే చూపు, వినికిడి కోల్పోయినా సంకల్పబలంతో ఆమె సాధించిన విజయాలు స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దివ్యాంగులకు విద్య, ఉపాధి, పునరావాస రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. గత రెండు దశాబ్దాలుగా మహిళా సాధికారత కోసం కృషి చేస్తున్న సెర్ప్ కు ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమ బాధ్యతలను కూడా అప్పగించిందని ఆమె వివరించారు. సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్ నేతృత్వంలో తక్కువ కాలంలోనే 13 వేలకు పైగా దివ్యాంగుల స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి, అందులోని 82 వేల మంది సభ్యులకు స్త్రీనిధి, గ్రామ సంఘాల ద్వారా కోట్ల రూపాయల రుణాలు, ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ప్రస్తుతం 26 జిల్లాల్లోని 74 నైబర్‌హుడ్ సెంటర్ల ద్వారా దాదాపు మూడు వేల మంది దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ, స్పీచ్ థెరపీ, ప్రత్యేక విద్య, కౌన్సెలింగ్ వంటి సేవలు విజయవంతంగా అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. కొత్తగా ప్రారంభించిన ఈ-ఆటోలు కేవలం వాహనాలు కావని, ఎన్నో కుటుంబాలకు ఆశాకిరణాలని అభివర్ణించారు. రవాణా సమస్యల వల్ల పునరావాస కేంద్రాలకు రాలేని పిల్లలకు ఇకపై ఇంటి వద్ద నుంచే ఉచిత ప్రయాణ సౌకర్యం లభిస్తుందన్నారు. ముఖ్యంగా ఆటిజం, మేధోవైకల్యం ఉన్న చిన్నారులు క్రమం తప్పకుండా థెరపీ పొందేందుకు ఈ ఆటోలు ఎంతగానో ఉపయోగపడతాయని హర్షం వ్యక్తం చేశారు. శారీరక లోపం ఉన్నవారే దివ్యాంగులు కాదని, ఇతరులను అవమానించే మనస్తత్వం, అహంకారం, మానవత్వం లేకపోవడం కూడా ఒక రకమైన వైకల్యమేనని మంత్రి సున్నితంగా మందలించారు. సరైన ప్రేమ, ప్రోత్సాహం, శిక్షణ అందిస్తే పుట్టుకతో వచ్చే లోపాలను అధిగమించి అద్భుతాలు సృష్టిస్తారని ధీమా వ్యక్తం చేశారు. సీఎస్ఆర్ నిధుల ద్వారా ఈ కార్యక్రమానికి సహకరించిన ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌కు మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో నైబర్‌హుడ్ సెంటర్లను మరింత బలోపేతం చేసి, అవసరమైన చోట కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తామని సీతక్క ప్రకటించారు. హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగులకు ఆదరణ, గౌరవం అందించడమే ఆమెకు అర్పించే నిజమైన నివాళి అని మంత్రి పిలుపునిచ్చారు.

# ప్రతి అర్హుడికీ సంక్షేమ పథకాలు చేరాలి

### ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమం విజయవంతం: అధికారుల సమీక్షలో ప్రత్యేక అధికారి సవ్యసాచి గోష్

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుని ముంగిటకు చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా కృషి చేయాలని ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక రంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి, సీఎస్ఆర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ సవ్యసాచి గోష్ ఆదేశించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డితో కలిసి ఆయన 'ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యక్రమం అమలు, పురోగతిపై అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. సమావేశానికి ముందు కార్యాలయానికి చేరుకున్న ప్రత్యేక అధికారికి కలెక్టర్, అదనపు కలెక్టర్లు పుష్పగుచ్ఛాలు అందించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సవ్యసాచి గోష్ మాట్లాడుతూ.. మార్చి 6 నుండి జూన్ 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడంలో విశేషమైన పురోగతి సాధించామని తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో ప్రజా సమస్యల పరిష్కారం, మౌలిక సదుపాయాల మెరుగుదలలో అద్భుత ఫలితాలు వచ్చాయన్నారు. ఇదే స్ఫూర్తితో పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి, ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం తదితర కీలక రంగాల్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించి సత్వరమే స్పందించాలన్నారు. రంగారెడ్డి జిల్లాలో 99 రోజుల కార్యాచరణను విజయవంతంగా అమలు చేసిన జిల్లా కలెక్టర్ తో పాటు అధికార యంత్రాంగాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే పనితీరు కనబరుస్తూ, అర్హుడైన ఏ ఒక్క లబ్ధిదారుడిని విస్మరించకూడదని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న వనరులు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. వినూత్న ఆలోచనలు, ఉత్తమ విధానాలతో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి రంగారెడ్డి జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా నిలపాలని ఆయన ఆకాంక్షించారు. ముఖ్యంగా ఆర్థిక వ్యవహారాల్లో అప్రమత్తంగా ఉంటూ, పారదర్శకత, జవాబుదారీతనంతో సేవలు అందించాలని ఉద్ఘాటించారు. అంతకుముందు, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రత్యేక అధికారికి సమగ్రంగా వివరించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ విభాగాల పురోగతి, సాధించిన లక్ష్యాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించారు. ఈ సమీక్షా సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కిరణ్మయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి అనంత్ రెడ్డి, సీపీవో సౌమ్య, ట్రాఫిక్ డీసీపీ, ఆర్డీవోలు జగదీశ్వర్ రెడ్డి, సరిత, డీపీవో సురేశ్ మోహన్, డీఆర్డీఏ పీడీ శ్రీలత, పరిశ్రమల శాఖ అధికారి శ్రీలక్ష్మి, సివిల్ సప్లయ్ అధికారులు వనజాత, హరీష్, సంక్షేమ శాఖ అధికారులు కేశు రామ్, నవీన్ కుమార్ రెడ్డి, రామేశ్వరి దేవి, థీమ్ నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక





# మళ్లీ వస్తున్న 'ఆర్య'.. అల్లు అర్జున్ ఐకానిక్ క్యారెక్టర్‌తో యానిమేషన్ మూవీ!

టాలీవుడ్‌లో ప్రేమకథలకు కొత్త నిర్వచనం చెప్పిన చిత్రాల్లో 'ఆర్య' ఒకటి. అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం అప్పట్లో సంచలన విజయాన్ని అందుకోవడమే కాకుండా, హీరో, దర్శకుడు ఇద్దరి కెరీర్‌లకు కీలక మలుపుగా నిలిచింది. ముఖ్యంగా 'ఆర్య' అనే పాత్ర ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. ఇప్పుడు అదే ఐకానిక్ క్యారెక్టర్ మరోసారి ప్రేక్షకుల ముందుకు రాబోతోందనే వార్త సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే ఈసారి 'ఆర్య' సాధారణ సినిమాగా కాకుండా యానిమేషన్ రూపంలో ప్రేక్షకులను అలరించబోతోందని సమాచారం. తాజా సమాచారం ప్రకారం, 'ఆర్య' సినిమాలోని ప్రధాన పాత్రను ఆధారంగా చేసుకుని ఓ ప్రత్యేక యానిమేషన్ ప్రాజెక్ట్ రూపొందుతోంది. ఈ ప్రాజెక్ట్‌లో పూర్తి సినిమా కథను తిరిగి చెప్పడం కాకుండా, 'ఆర్య' పాత్రలోని ప్రత్యేకత, ఆలోచనా విధానం, ప్రేమ తత్వం, సరదా స్వభావం వంటి అంశాలను ప్రధానంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం పలు భారీ ప్రాజెక్ట్‌లతో బిజీగా ఉన్నప్పటికీ దర్శకుడు సుకుమార్ ఈ యానిమేషన్ ప్రాజెక్ట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. 'ఆర్య' పాత్ర రూపకల్పనలో ఆయన స్వయంగా పాల్గొంటున్నారని సినీ వర్గాలు చెబుతున్నాయి





# చాన్నాళ్ల తర్వాత ఒక్కచోట కనిపించిన ప్రభాస్-అనుష్క..

'దిష్టి తీయండి అంటూ ఫ్యాన్స్ సందడి

భారతీయ సినీ చరిత్రలో ప్రత్యేక అధ్యాయాన్ని సృష్టించిన 'బాహుబలి' సిరీస్ మరోసారి వార్తల్లో నిలిచింది. దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కించిన ఈ విజువల్ వండర్ ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయాన్ని సాధించి తెలుగు సినిమా ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లింది. ముఖ్యంగా అమరేంద్ర బాహుబలిగా ప్రభాస్, దేవసేనగా అనుష్క శెట్టి నటన, వారి మధ్య కనిపించిన అద్భుతమైన కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. 'బాహుబలి' విడుదలై పదేళ్లు పూర్తయిన సందర్భంగా రూపొందిన 'బాహుబలి: ది టార్చ్‌బేరర్' డాక్యుమెంటరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. ఈ డాక్యుమెంటరీలో సినిమా మేకింగ్‌కు సంబంధించిన ఎన్నో ఆసక్తికర విషయాలతో పాటు నటీనటుల అనుభవాలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి.




# 'ఇడుపు కాయితం' టైటిల్‌పై దుష్ప్రచారం.

రాష్ట్రం విడిపోయి పుష్కరం కాలం దాటింది. అయినా మళ్లీ అదే సాంస్కృతిక దాడి. యాసను, భాషను, మాండలికాన్ని అంగీకరించలేని సంకుచిత మనస్తత్వం. గిల్లిగిచ్చి పొందే రాక్షసానందం. ఇప్పుడిదంతా ఎందుకంటే ఇటీవలే తెలంగాణ నేపథ్యంలో 'ఇడుపు కాయితం' సినిమా అనౌన్స్‌మెంట్ జరిగింది. ప్రియదర్శి హీరోగా, తెలంగాణ జానపద పాటల ద్వారా పాపులర్ అయిన నాగదుర్గ కథానాయికగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా పోస్టర్ వెలువడిన నాటి నుంచి సోషల్‌మీడియా వేదికగా టైటిల్‌ను అపహాస్యం చేస్తూ వెకిలి పోస్టుల పరంపర మొదలైంది. 'ఆంధ్రలో ఈ సినిమాకు తెలుగు డబ్బింగ్ ఉంటుందా?', 'తెలుగు భాషలో డబ్ చేస్తారా? లేక తెలంగాణ భాషలోనే చూడాలా? సబ్‌టైటిల్స్ వేస్తే హ్యాపీ అవుతాం ఆంధ్రోళ్లం' అంటూ నిలువెల్లా విద్వేషంతో కనిపిస్తున్న పోస్టులు తెలంగాణ వాదుల్లో ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి.

# హత్యా నేపథ్యంలో 'తత్వం'

మర్డర్ మిస్టరీ నేపథ్య కథాంశంతో రూపొందుతున్న చిత్రం 'తత్వం'. దినేష్‌తేజ్, దక్షిక జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి అర్జున్ కోల దర్శకుడు. వంశీ చీమకుర్తి, శ్వేత పసుపులేటి నిర్మాతలు. గురువారం ట్రైలర్‌ను విడుదల చేశారు. సస్పెన్స్ థ్రిల్లర్ చిత్రమిదని, మన చుట్టూ జరుగుతున్న సంఘటనల స్ఫూర్తితో కథ తయారుచేసుకున్నానని, వంశీ 'అన్వేషణ' తరహాలో ఆకట్టుకుంటుందని దర్శకుడు అర్జున్ కోలా తెలిపారు. ఈ సినిమా తన కెరీర్‌కు టర్నింగ్ పాయింట్‌లా నిలుస్తుందనే నమ్మకం ఉందని, కథలోని మలుపులు సర్‌ప్రైజింగ్‌గా ఉంటాయని హీరో దినేష్‌తేజ్ పేర్కొన్నారు. థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ చేయాల్సిన సినిమా ఇదని నిర్మాత వంశీ సీమకుర్తి తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: భరత్ పట్టి, సంగీతం: చేతన్ భరద్వాజ్, దర్శకత్వం: అర్జున్ కోల.

# ఇలాంటి ఇంటర్వెల్ చూడలేదు!

"దీవాన' కేవలం లవ్‌స్టోరీనే కాదు. ఇందులో జీవితం తాలూకు అనేక విషయాల్ని చర్చించారు. ప్రతీ ఒక్కరూ ఈ సినిమాను చూసి ప్రోత్సహించాలి' అన్నారు హీరో శ్రీవిష్ణు. హర్షిత్‌రెడ్డి, స్నేహ మణిమేగలై జంటగా శ్రీకాంత్ సంగిశెట్టి దర్శకత్వంలో వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించిన 'దీవాన' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ సందర్భంగా శుక్రవారం శ్రీవిష్ణు అతిథిగా థాంక్స్‌మీట్‌ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగు సినిమాల్లో ఇలాంటి ఇంటర్వెల్‌ను తాను చూడలేదని, అలా ఎందుకు చేశాడని దర్శకుడి మీద కోపం వచ్చిందన్నారు. ఈ సినిమాలోని ప్రతీ పాత్రను ప్రేక్షకులు గుర్తుపెట్టుకుంటున్నారని, మొదటివారం తర్వాత కూడా 70శాతం ఆక్యుపెన్సీ ఉండటం సినిమా విజయానికి నిదర్శనమని హీరో హర్షిత్ రెడ్డి అన్నారు. పెళ్లిచూపులు, కేరాఫ్ కంచరపాలెం తరహాలో చాలా అరుదుగా వచ్చే సినిమా ఇదని, ఇప్పట్లో ఓటీటీలో రిలీజ్ చేయడం లేదని, ప్రేక్షకులు థియేటర్లో చూసి ఫీల్ అవ్వాలని నిర్మాతలు కోరారు. ఇప్పటివరకు ఏ భాషలో రాని కథ ఇదని, బిగ్‌స్క్రీన్‌లోనే చూడాల్సిన సినిమా ఇదని దర్శకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.





# రైతు భరోసా పథకానికి దరఖాస్తుల ఆహ్వానం -వ్యవసాయ అధికారి అత్తే సుధాకర్ వెల్లడి

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూన్ 27:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకమైన 'రైతు భరోసా' కు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్ పొందిన రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భీమారం మండల వ్యవసాయ అధికారి (ఇూ) అత్తే సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. తేదీ 15.06.2026 వరకు కొత్తగా పట్టాదారు పాస్‌బుక్‌లు పొందిన అర్హులైన రైతు సోదరులందరూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు. అర్హులైన రైతులు దరఖాస్తు ఫారంతో పాటు కొత్త పట్టాదారు పాస్‌బుక్ జిరాక్స్ , ఆధార్ కార్డు జిరాక్స్,బ్యాంకు పాస్‌బుక్ జిరాక్స్ , 05-07-2026 లోపు వ్యవసాయ అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను స్వయంగా సమర్పించాలని కోరారు.

# జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్ ప్రగతి భవన్లో విద్యుత్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్




**అర్జున్ సమాచారం :జూన్ 27జగిత్యాల ప్రతినిధి :**


జగిత్యాల నియోజకవర్గంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పైన ఉన్న విద్యుత్ లైన్ ను ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా షిఫ్ట్ చేయాలీ.జగిత్యాల నియోజకవర్గం పరిధిలో గ్రామాల్లో తాగునీటికి సరఫరాకు,ఖరీఫ్ లో పంట సాగుకు ఇబ్బంది కలగకుండా త్రీఫేస్ కరెంటును ఇవ్వాలి. మెడికల్ కాలేజీ కి నలువైపులా రోడ్డు పనులకు ఇబ్బందిగా ఉన్న కరెంటు పోల్స్ లను త్వరిత గతిన షిఫ్టింగ్ చేయాలని ,రోడ్డు పనులకు అవరోధంగా ఉన్నాయి..వర్షాకాలంలో ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలీ .అర్హులకు 200 యూనిట్ల కరెంట్ అందించే విదంగా చూడాలని అన్నారు.రైతులకు ఇబ్బందిలేకుండా పంట పొలాల్లో,గ్రామాల్లో ప్రజలకు సమస్య లేకుండా వంగిపోయిన,ఇరిగిపోయిన పోల్స్ ను త్వరిత గతిన మార్చే విదంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు.ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం లో ప్రజలకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాజు సుదర్శనం,ఐజు గంగారం,ూణజు లు జవహర్ నాయక్, సిందూర్ శర్మ,ూూూ శ్రీనివాస్,ూజు లు,విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోతులు పట్టించిన యువత... సొమ్ము ఒకరిది సోకు మరొకరిది

## ---మంత్రి వివేక్ సిఫార్సు లేఖతో నిధులు పక్కదారి

**భీమారం (మంచిర్యాల జిల్లా) : అర్జున్ సమాచారం , జూన్ : 27**

మంచిర్యాల జిల్లా భీమారం మండల భీమారం గ్రామ పంచాయితీ లో ప్రభుత్వ నిధులు అధికార పార్టీ కార్యకర్తల పాలయ్యాయి. గ్రామంలో కోతుల సమస్యను తొలగించడానికి స్థానిక యువత అంతా ఒక్కటై, గ్రామ ప్రజల నుండి మరియు దాతల ఆర్థిక సహాయంతో స్వచ్ఛందంగా కోతులను పట్టించారు. ఈ విషయం తెలిసి చెన్నూర్ ఎమ్మెల్యే, మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కోతులు పట్టడానికి యువతకు ప్రభుత్వ సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.అయితే, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ నుండి భీమారం ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన నిధులను అధికారుల చుట్టూ తిరిగినా యువతకు ఇవ్వలేదు. తాజాగా గ్రామ యువత ఎంపీడీఓను నిలదీయగా అసలు నిజం బయటపడింది. ఆ నిధులను గతంలోనే స్థానికుడు కొక్కుల నరేష్ ఖాతాకు జమ చేసినట్లు ఎంపీడీఓ అంగీకరించారు. "నరేష్‌కు డబ్బులు ఇవ్వాలని మంత్రి వివేక్ లెటర్ ఇచ్చారు" అని చెప్తూ సదరు సిఫార్సు లేఖను అధికారుల చూపించారు.కష్టపడి పనిచేసిన యువతను కాదని, ప్రభుత్వ ఖజానాను బజాప్తాగా లీడర్ల అకౌంట్లకు దోచిపెట్టడంపై భీమారం ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



DR. G VIVEK VENKATSWAMY
Hon'ble Minister for Labour,
Employment Training, Factories, and
Mines & Geology,
Government of Telangana.

Room No. 3F-20, 2nd Floor
Dr. B.R. Ambedkar Telangana
Secretariat, Hyderabad - 500 022
minister-mines@telangana.gov.in
minister-labour@telangana.gov.in
Contact Number: 040 - 2345 3033

Do Lr No 105/Minister mines &Geology/2025 Dated 27.03.2026

Sub:Minister mines &Geology Release of amount to Sri Kokkula Naresh for monkey relocation charges – Reg.

I would like to bring to your kind notice that Sri Kokkula Naresh of Bheemaram has undertaken the work of vacating/relocating monkeys in various areas of Bheemaram Mandal, which has been a matter of public concern.

In this regard, it is requested that an amount of Rs. 1,50,000/- (Rupees One Lakh Fifty Thousand only) may kindly be released to Sri Kokkula Naresh towards the charges incurred for the above work.

As the issue is related to public safety and sanitation, I request you to kindly treat this matter as urgent and arrange for the release of the said amount at an early date.

Warm regards,

G. Vivek venkatswamy

To
The MPDO MPP
Bheemaram Mandal

# భీమారంలో ఘనంగా ప్రారంభమైన 'హమ్ బంజారా' క్రికెట్ టోర్నమెంట్





**ముఖ్య అతిథులుగా హాజరైన తహశీల్దార్ సదానందం, ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్ రాజ్‌కుమార్ నాయక్**

**భీమారం(మంచిర్యాల), అర్జున్ సమాచారం, జూన్ 27:**

మండల కేంద్రంలో ఆర్‌కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హమ్ బంజారా' క్రికెట్ టోర్నమెంట్ శనివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఈ క్రీడా సంబరానికి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి యువత, క్రీడాభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి భీమారం మండల తహశీల్దార్ సదానందం, ఆర్‌కే ఫౌండేషన్ చైర్మన్, చెన్నూర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భూక్య రాజ్ కుమార్ నాయక్ ముఖ్య అతిథులుగా విచ్చేశారు. వారు క్రీడాకారులను పరిచయం చేసుకుని, బ్యాటింగ్, బౌలింగ్ చేసి టోర్నమెంట్‌ను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు, ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, క్రీడల్లో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆటలు ఆడటం ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు మరియు క్రీడాస్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ క్రీడా పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ, టోర్నమెంట్‌లో పాల్గొంటున్న అన్ని జట్లకు నిర్వాహకులు, ప్రజాప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు వేముల శ్రీకాంత్ గౌడ్ మరియు ,మాజీ ఏంపిటి సి జలంపల్లి సమ్మయ్య ,మాజీ ఏంపిపి జనంపల్లి సమ్మయ్య, పాక్స్ డైరెక్టర్ పానుగంటి లక్ష్మణ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు భూక్య రాజేష్ నాయక్ మరియు హమ్ బంజార క్రికెట్ టోర్నమెంట్ మేనేజ్మెంట్ విశాల్,చింటూ,రమ్మీ నాయక్ (రమేష్)తదితరులు యువత భారీగా పాలుగోన్నారు.

# మందమర్రిలో నకిలీ పత్తి విత్తనాల ముఠా గుట్టురట్టు.. ముగ్గురు పట్టివేత:



**అర్జున్ సమాచారం జూన్ 27 మంచిర్యాల ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా -- మందమర్రి రైతులను మోసగించి అక్రమ లాభాలు పొందాలనే ఉద్దేశంతో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న ముగ్గురిని మందమర్రి పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు సంయుక్తంగా చేపట్టిన తనిఖీల్లో అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి సుమారు 100 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, రవాణాకు ఉపయోగించిన రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మందమర్రి ఎస్సై నరేష్ తెలిపిన వివరాల ప్రకారం, శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో మండల వ్యవసాయ అధికారి కిరణ్మయి, వ్యవసాయ శాఖ సిబ్బంది, పోలీసులు కలిసి జాతీయ రహదారి--363పై అందుగులపేట శ్రీ కన్వెన్షన్ హాల్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఆ సమయంలో అనుమానాస్పదంగా రెండు ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న ముగ్గురిని ఆపి తనిఖీ చేయగా నకిలీ పత్తి విత్తనాలు బయటపడ్డాయి. అదుపులోకి తీసుకున్నవారు మాకినేని రాఘవేంద్ర (39) మధుర్‌నగర్, పాత మంచిర్యాల, కట్ట నరేష్ (41) బురదగూడెం, మందమర్రి, పుట్టగంటి పవన్ కుమార్ (39) బురదగూడెం, మందమర్రి ప్రాంతాలకు చెందినవారు. వారి వద్ద ఎలాంటి ధ్రువీకరణ గుర్తులు, బిల్లులు లేని సుమారు 100 కిలోల లూజ్ పత్తి విత్తనాలు, ఒక అపాచీ బైక్, ఒక టీవీఎస్ బైక్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అమాయక రైతులను నకిలీ విత్తనాలతో మోసగించే అక్రమార్కులపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు, వ్యవసాయ శాఖ అధికారులు హెచ్చరించారు. రైతులకు నష్టం కలిగించే నకిలీ విత్తనాల అక్రమ రవాణా ముఠాను చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది శ్రీనివాస్, రాకేష్, చైతన్య, మహేందర్, సంతోష్‌లను ఉన్నతాధికారులు అభినందించారు.

# ఓటు హక్కు వినియోగమే ప్రజాస్వామ్య బలం.. వేలాలలో అవగాహన కార్యక్రమం

**అర్జున్ సమాచారం జూన్ 27 మంచిర్యాల ప్రతినిధి:**



మంచిర్యాల జిల్లా -- జైపూర్ మండలం జైపూర్ మండలం వేలాల గ్రామ పంచాయతీలో ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి అర్హుడూ ఈ కార్యక్రమంలో భాగస్వామి కావాలని, ఓటు నమోదు లేదా వివరాల సవరణ అవకాశాన్ని కోల్పోకుండా ముందుకు రావాలని సూచించారు. ఇంటింటికీ వచ్చే బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ప్రతినిధులకు పూర్తి సహకారం అందించాలని గ్రామ ప్రజలను కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సక్రమంగా నమోదు చేసుకొని వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# 22రైతుల పక్షపాతికి భూ నిర్వాసితుల గోస కనిపిస్తలేదా

## - బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష



**పెద్దపల్లి ప్రతినిధి "అర్జున్ సమాచారం"**

రైతుల పక్షపాతిగా చెప్పుకునే ఎమ్మెల్యే విజయ రమణ రావుకు భూ నిర్వాసితుల గోస కనిపిస్తలేదా అంటూ బీ ఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆమె మండలంని పెద్దకల్వల గ్రామం వద్ద ప్రతిపాదిత బైపాస్ రోడ్డు నిర్మాణం పనులను రైతులు అడ్డుకోవడం ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారింది. అధికారులు రైతులను సంప్రదించకుండా,ఏకపక్షంగా వ్యవసాయ భూముల్లో మార్కింగ్‌లు వేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. ఆందోళన చేస్తున్న భూ నిర్వాసిత రైతులకు ఆమె సంఘీభావం ప్రకటించారు. గతంలో గ్రామ ప్రజాప్రతినిధికి చెందిన స్థలానికి సమీపంగా బైపాస్ రోడ్డు ఉండాలని నిర్ణయించిన ప్పటికీ,తాజాగా ప్రణాళికను మార్చి, చిన్న, సన్నకారు రైతుల సారవంత మైన వ్యవసాయ భూముల మీదుగా రోడ్డును మళ్లించడం వెనుక పెద్ద కుట్ర ఉందని దాసరి ఉష ఆరోపించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, హడావుడిగా ఎర్రజెండాలు పాతడం వెనుక అధికార పార్టీ నేతల స్వార్థం దాగి ఉందని ఆమె మండిప డ్డారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ రైతుల పొట్ట కొట్టి,వారి భూములను లాక్కోవాలని చూడటం దుర్మార్గమని,ఒక రైతుకు మూడు ఎకరాల వరకు భూమి పోయే పరిస్థితి ఉంటే, ఆ కుటుంబాలు రోడ్డున పడతాయని, దాదాపు 15 ఎకరాల సారవంతమైన భూమి ఈ సర్వే వల్ల నాశనమవుతోంది. కొందరు బడా వ్యక్తుల అక్రమ కట్టడాలను కాపాడటం కోసమే పేద రైతుల భూములను బలి ఇస్తారా అంటూ ప్రశ్నించారు. భూ రికార్డులను సమగ్రంగా పరిశీలించకుండా,రైతుల అనుమతి లేకుండా చేసే సర్వేలను వెంటనే నిలిపివే యాలన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి, భూ నిర్వాసిత రైతులకు తగిన న్యాయం చేయాలని కోరారు. రైతుల సమస్యను పట్టించు కోకుండా,బలవంతంగా భూసేకరణకు ప్రయత్నిస్తే రైతుల సమస్య పరిష్కారమ య్యే వరకు వారి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆమె స్పష్టం చేశారు.

# మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రం అక్రమాలపై 11 మందిపై కేసు - జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**అర్జున్ సమాచారం, పెద్దపల్లి ప్రతినిధి**



: మంథని మండలం మల్లేపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో జరిగిన అక్రమాల వ్యవహారా న్ని జిల్లా యంత్రాంగం అత్యంత తీవ్రంగా పరిగణి స్తోందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లైస్ శాఖ తనిఖీ నివేదికలు, పంచనామా, సంబంధిత అధికారుల నివేదికల ఆధారంగా ప్రాథమి క వ్యవసాయ సహకార సంఘం అధికారులు మంథని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, 11 మందిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణ లో ట్యాబ్ ఆపరేటర్ నకిలీ ట్రక్ చిట్లు సృష్టించడం, కొను గోలు రికార్డుల్లో అక్రమ నమోదులు చేయడం, స్టాఫ్ అసిస్టెంట్ అక్రమ ధాన్యం రవాణాకు సహకరించడం, కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జి ప్రమేయంతో కుట్రపూరితంగా వ్యవహరించినట్లు గుర్తించిన ట్లు తెలిపారు. ఈ కేసులో ప్రమేయం ఉన్న 11 మందిపై కేసు నమోదు చేయడంతో పాటు, దర్యాప్తులో మరెవరి ప్రమేయం వెలుగులోకి వచ్చినా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంట

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.